కుండా మేము బాధ పడడం ఆ విధంగా అదనంగా మెంటల్ టార్చర్ అయ్యేది. ఇక హాస్పిటల్ సదుపాయం. వ్రాయగా వ్రాయగా హాస్పిటల్‌కు తీసుకుపోతూ వుండేవారు, ఎన్నడూ చేతులకు బేడీలు లేకుండా గేటు దాట లేదు, హాస్పిటల్‌కు పోయినా కోర్టుకు పోయినా, చివరకు మలమూత్ర విసర్జనకు వెళ్లినా బేడీలు తగిలించి వుండేవి. హాస్పిటల్‌లో యిన్‌పేషంట్‌గా వున్నప్పుడు చేతులకు బేడీలు వేసి మంచాలకు కడతారు. మంచికట్టి రామ్‌కిషన్‌రావు, 70 ఏండ్ల వృద్ధుడు, ఖమ్మం జిల్లా, తెలంగాణ కమ్యూనిస్టుపార్టీ నిర్మాతలలో ఒకరు, ఆయనకు మూర్ఛ వచ్చి క్రింద పడితే తలకాయ పగిలిపోయింది, చేయి విరగవలసింది విరగ లేదు. బై ఛాన్స్‌గా బ్రతికాడు, ఎన్ని అవమానాల పాలు చేయాలో అన్ని చేశారు, డిటెన్యూలను విడుదల చేయాలి, ఎమర్జన్సీ పోవాలి అన్నందుకు వ్యాన్‌లో వున్నవారిపైన లాఠీ చార్జి చేశారు. తలలు పగలగొట్టారు, రక్తాలు కారగొట్టారు. ఇవి అన్ని వ్రాతమూలకంగా తెలిపాను ఏమి చేశారో తెలియదు. కనీసం దాని మీద ఎంక్వయిరీ లేదు. అంతేగాదు. వరంగల్ సెంట్రల్ జైలు నుండి హైదరాబాదు, సికింద్రాబాదుకు తీసుకువచ్చేటప్పుడు మధ్యలో ఆలేరులో చాయ్ త్రాగుతామన్నా ఆపలేదు. వ్యాన్‌లో కూర్చుంటాము ఇప్పించండి అని చెప్పినా దానికి అంగీకరించలేదు. కడుపు ఉబ్బిపోయింది మూత్ర విసర్జన చేయాలన్నా మానవత్వం కలిగిన అధికారి ఒకడు సరేనని ఒప్పుకునేవాడు, యింకొకడు దానికి వదిలేవాడు కాదు. జైలులో వున్న రాజకీయ డెటెన్యూల వద్దకు సి.ఐ.డి. లులను పంపించి, నీవు రాజీనామాయివ్వు, కాంగ్రెస్ పార్టీలో చేరు, నిన్ను వెంటనే విడుదల చేస్తాం అని పెద్ద కాంపైన్. సూపరింటెండెంటు దగ్గర కూర్చుని, నీవు రాజీనామా యివ్వు, లేకపోతే కాల్చివేస్తారు, యిలా జైలులో వున్నవాడు ప్రాణాలతో బయటకు ఎవడు పోలేడు అని బెదిరింపులు చేసి విడి విడిగా లొంగదీసుకోవాలని చూచేవారు, ఎంతమంది డిటెన్యూలు అండర్ టేకింగ్స్ యిచ్చివున్నారో యీ రకమైన పద్ధతులవల్ల అనేది అర్థం అవుతుంది.

Sri M. Narayan Reddy :—Treatment of detenus under MISA during Emergency is one of the major terms of reference before the Shah Commission and a questionaire has been issued to all the State Goverments. Therefore it is better we do not go into many details on this.

Mr. Speaker:—Whatever it is, he was himself a prisoner and he is trying to give his experience in prison.

శ్రీ యం. ఓంకార్ :— నేను చెప్పిన ప్రతి విషయాన్ని వ్రాతలో పెట్టి వుంచాము. జైలులో వుండి వ్రాశాను. అది ముఖ్యమంత్రిగారికి ముట్టిందో లేదో. మాకు సంబంధం లేదు. మేము ప్రభుత్వానికి వ్రాసిన లెటర్సు త్రూ చీఫ్ సెక్రటరీ డిస్ట్రిబ్యూట్ కావాలి. సెన్సారు లేకుండా ఏ వుత్తరం రాలేదు. అసెంబ్లీ నుండి వచ్చినా, స్పీకరు గారి నుండి వచ్చినా, ఎక్కడి నుండి వచ్చినా ప్రతిది సెన్సారు అయ్యేది, ఒక్కొక్క ఉత్తరం రావడానికి నాలుగు నెలలు పట్టేది

రాజకీయమైనటువంటి సమస్యను రాజకీయ దృష్టితో పరిశీలించాలి తప్ప ప్రివెంటివ్ మేజర్స్ క్రింద తీరుతున్న మమ్ములను, శిక్ష వేసినవారికంటే అన్యాయంగా చూడడం జరిగింది. ఇక పెరోలు విషయం. పైరవీలు చేసుకొని, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని వచ్చినవారికి అత్యధిక భాగం మంజూరు చేశారు. జన్యుయన్‌గా తల్లి లేక తండ్రి చచ్చిపోయాడన్నా పెరోలు యివ్వలేదు. మనిషికి ఒక తీరు ట్రీట్‌మెంటు జరిగింది. భవిష్యత్తులో అయినా యీ చట్టాన్ని సవరించాలి. డేలీ ఫుడ్ ఎలవెన్సు 10 రూపాయలు బట్టలకు 5 నెలలకు వంద రూపాయలు, చెప్పులు కొనివ్వడమో, బజారు ధర యివ్వడమో, జేబు ఖర్చుకు నెలకు 30 రూపాయలు, మంచం, కట్టె కుర్చీ, యీజీ చైర్ ఒక అల్మారా, నెలకు రెండు వంటి సబ్బులు, బట్టల సబ్బులు యివ్వాలి, బేడీలు వేయకూడదు, ఎ.బి.సి అని విభజన లేకుండా చేయాలని కోరుతున్నాను. రాజకీయ ఖైదీలు అయినప్పటికీ, సర్చ్‌లు అని పేరుతో మమ్ములను చాలా అవమానాలకు గురి చేశారు. సిపాయిలకు అప్పజెప్పారు, స్త్రీలను పురుషులను అవమానపరిచారు. యీ బాధాకరమైనటువంటి పరిస్థితులను చెప్పుకోవలసిన దుర్గతి మాకు పట్టింది. భవిష్యత్తులో యిక రాకుండా చూడాలి. తెలంగాణ ఏజిటేషనులో చెన్నారెడ్డి గారికి రోజుకు 17 రూపాయలు యిచ్చారు... ....(బెల్) ఇకముందు అటువంటివి జరగకుండా చూడాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, ఎమర్జెన్సీ టైములో మన శాసనసభ్యులైన ఓంకార్ గారిని, జనార్ధన రెడ్డిగారిని మన ప్రభుత్వము నిర్బంధించి జైలులో పెట్టినది. వారిని విడుదల చేయాలని పదేపదే యిక్కడ హెచ్చరించినప్పటికి కక్షతో ఈ ప్రభుత్వము చేసినదని చెప్పాలి. జైలు రాజకీయ ఖైదీలకు ఒక నరకము వంటిది. కక్షతో వారిని నిర్బంధించి బాధించే విషయముగా చేసినది. బ్రిటిష్‌వారి పరిపాలనా కాలములో చేశారు. కాంగ్రెస్ పాలనలో చేశారు. 10-40 a.m. ఎమర్జెన్సీ ముందు, తరువాత ఇందిరాగాంధిగారి కాంగ్రెసు పరిపాలనలో సాగినది. ఎమర్జెన్సీలో చాల ఘోరాలు చేశారు. వాటన్నింటిని షా కమీషన్‌కి వివరించవలసి వుంటుంది. షా కమీషను లోతుగా పోవాలి. ఎటువంటి మానవతా దృక్పథము లేకుండా అతిక్రూరంగా చేశారు. డిటెన్యూ అంటే నేరస్థుడు కాదు. ఏ మనిషిని విచారణ చేయకుండా ఏ ప్రభుత్వమూ జైలులో నిర్బంధించకూడదు. అది రాక్షసత్వము అవుతుంది. మనిషి స్వేచ్ఛను అరికట్టడమంటే రాక్షసత్వము అవుతుంది. ఆ మనిషి చేసిన నేరమును తెలియచేసి దానిపైన విచారణచేసి శాసన రీత్యా శిక్షించవచ్చును కాని ప్రభుత్వముయొక్క సిద్ధాంతాలతో ఏకీభవించని వారిని అణగద్రొక్కడానికి నిర్బంధితుడిగా చేసి హింసించడం క్రూరత్వము అనిపించుకుంటుంది. వారి కుటుంబంనుంచి వేరు చేయడానికి పూనుకోవాలి. కాని కక్షతో, క్రూరత్వముతో హింసించకూడదని మనవిచేస్తున్నాను. చాలమంది మామూలు ఖైదీలనుంచి, రాజకీయ ఖైదీలనుంచి నాకు ఉత్తరాలు వస్తున్నాయి. గతములో నేను ప్రశ్న వేసినపుడు ఇద్దరు చనిపోయినట్లు మంత్రిగారు చెప్పారు.

నక్సలైట్స్ చనిపోయారు. వారి భార్యాబిడ్డలు ఆధారము లేకుండా వుంటున్నారు. వారి పేర్లు కూడా యిచ్చాను. వారి భార్యా, బిడ్డలకు జీవనోపాధి కలుగడానికి పెన్షన్ యిప్పించాలని మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వముకూడ ఒకవిధమైన నిర్ణయము చేసినది. ఎమర్జెన్సీ పిరియడ్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు పెన్షన్ మంజూరు చేసినది. అట్లాగే మన రాష్ట్రప్రభుత్వము కూడ ప్రత్యేకముగా ఏ 200 రూపాయలలో వారిద్దరికి మంజూరు చేయాలని కోరుతున్నాను. జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీల పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది. కొంతమంది ముఖ్యమైన సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేసి జైళ్ళను విజిట్ చేయడానికి మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను. 2, 3 రోజులు అక్కడకు వెళ్ళి వారి కష్టసుఖాలు తెలుసుకొని వారికి కావలసిన ఉపశమన చర్యలను తీసుకొనవలసి వుంటుంది. నక్సలైట్స్ రాజకీయ ఖైదీలు ముఖ్యమంత్రిగారు ఇందుకు తగిన ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ విజయశిఖామణి :—ప్రభుత్వము ఇకముందు జాగ్రత్త పడడానికి వీలుగా వుంటుందని ప్రివెంటివ్ మేజరుగా మనవిచేస్తున్నాను. నేను ఎప్పుడూ జైలుకు వెళ్ళలేదు. మన శాసనసభ్యులు ఓంకార్‌గారు, జనార్ధనరెడ్డిగారు జైలులోని వారి అనుభవాలను మనకు చెప్పడం జరిగింది. అక్కడ జరిగిన దారుణాలను నిష్పాక్షికముగా విచారించడానికి ప్రభుత్వము ఇప్పుడైనా పూనుకొంటుందా? ఒక కమీషన్‌ని వేసి ఓంకార్‌గారు జనార్ధనరెడ్డిగారు జైలులో వుంటువున్న రోజులలో జరిగిన అత్యాచారాలగురించి, ప్రభుత్వము తీసుకున్న కఠినమైన మెజర్స్ గురించి దర్యాప్తు జరపడానికి పూనుకుంటారా? వీరు ఏమీ దొంగలు ఖూనీకోరులు కాదు. రాజకీయ ఖైదీలు. వారిని ఎట్లా ట్రీట్ చేయాలనేది చెప్పవలసి వుంది. జరిగిన అత్యాచారాలను గురించి విచారించడానికి ఒక అధికారిని ఎంక్వయిరీ కోసము నియమిస్తారా?

శ్రీమతి టి.యన్. అనసూయమ్మ (తంబళ్లపల్లి) :— అధ్యక్షా, లెజిస్లేటర్సు సెషన్ టైములో జైలులో వుండే వారు మీటింగుకు హాజరయినట్లుగా వారికి డెయిలీ అలవెన్సులు యిస్తామని పంజాబు గవర్నమెంటు పాస్ చేసినట్లు హిందూ పేపరులో చదివాను. ఇక్కడ మన సభ్యులు కూడ జైలుకు వెళ్ళినవారు వున్నారు. సెషన్ టైములో వారికి కూడ ఆ విధంగా అలవెన్సులు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, జైలులో వీరిని డిటెన్యూలుగా పెట్టినపుడు 10 మందిని పెట్టే రూములో 30, 40 మందిని పెడుతున్నారు. వారు నిలబడడానికి కూడ స్థలము లేకుండా హేరాస్ చేయడానికి ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు. అట్లా చేయకూడదని, కేంద్రప్రభుత్వము చేసినట్లు డిటెన్యూల కుటుంబాలకు పెన్షను యిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడినారు, దీన్ని గురించి నేను ఎక్కువగా చెప్పవలసినది లేదు. అత్యాచారాలు జరిగివుంటే

హింసించినట్లు వుంటే ఆల్ ఇండియా లెవెల్‌లో వేసిన షా కమిషన్ దృష్టికి తీసుకు రావచ్చు. ప్రభుత్వము జవాబు చెప్పుకొనడానికి తయారుగా వున్నది.

శ్రీమతి టి. యస్. అనసూయమ్మ :—కాళ్ళకు, చేతులకు బేడీలు వేయడము అత్యాచారము కాదా ?

శ్రీ జె. వెంగళరావు :—అందరికి వేస్తారా ?

శ్రీ యం. ఓంకార్ :—నాకు బేడీలు వేసినట్లు వ్రాశానా ?

శ్రీ జె. వెంగళరావు :—వ్రాసి వుండవచ్చును. జైలుకు వెళ్ళినపుడు అక్కడి నిబంధన ప్రకారము చేస్తారు. ప్రివెంటివ్ డిటెన్షను ఆక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం చేసినది కాదు. పార్లమెంట్ పాస్ చేసినది. దాని ప్రకారం అమలు చేశాము. యావత్తు భారత దేశములో ఎమర్జెన్సీ పీరియడ్‌లో తక్కువలో తక్కువ మందిని అరెస్టు చేసి, ఆ పవర్స్‌ని మిస్‌యూజ్ చేయకుండా వున్న రాష్ట్రము మన రాష్ట్రమే. ప్రివెంటివ్ డిటెన్షను ఆక్టుక్రింద శాసనసభ్యులైన ఒక్క ఓంకార్ గారినే అరెస్ట్ చేశాము. జనార్ధనరెడ్డిగారు సత్యాగ్రహము చేసి వారంతటవారే జైలుకు వెళ్ళారు. ఆయనకు పెరోల్ యిచ్చాము. జైలులో బాధ పెట్టలేదు.

శ్రీ సి.వి.కె. రావు :—జైలుకు ఆయనంతట ఆయన నడిచివెళ్ళారా ?

శ్రీ జె. వెంగళరావు :—సత్యాగ్రహము చేస్తే అరెస్ట్ చేశారు. డిటెన్యూల విషయంలో మన రాష్ట్రప్రభుత్వము చేసినట్లు ఎవ్వరూ మంచిగా చేయలేదు. ఇదివరకు వున్నవాటికంటె లిబరల్‌గానే ఫెసిలిటీస్ యివ్వడం జరిగింది. వారిని కూర్చోబెట్టి మర్యాదగా ప్రవర్తించాలని చెప్పాము. అడిగినవారికి పెరోల్ ఇవ్వడం జరిగింది. లిబరల్‌గా 5 మాసాలు, 6 మాసాలు యిచ్చాము. రిక మెండేషను లేకుండా యిచ్చాము. నక్సలైట్లకు చెందిన రాఘవరెడ్డిగారికి, శ్రీమన్నారాయణ గారికి, బాలాజీదాస్‌గారికి ఆరోగ్యము బాగా లేదంటే సంవత్సరం పాటు పెరోల్ యిచ్చాము, కక్ష సాధించాలని, జైలులో పెట్టి యిబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యము కాదు, కేంద్ర ప్రభుత్వ ఆర్డర్సు ప్రకారము అమలు చేశాము, అమలు చేయడములో రిస్ట్రిక్టెడ్‌గా, కంప్లెయింట్స్ లేకుండా అమలు చేశామని మనవిచేస్తున్నాను, ఫెసిలిటీస్ బాగా వున్నాయి. వున్న రూల్స్ ప్రకారం అమలు చేశాము కాని రూల్స్‌కు వ్యతిరేకంగా చేయలేదు. ఎక్కడైనా ఎక్సెస్ జరిగితే గవర్నమెంటుకు ఫిర్యాదు చేయండి. ఇక్కడ కొత్తగా కమీషన్ వేయనక్కర లేదు. కేంద్ర ప్రభుత్వమే కమీషన్ వేసింది. రాష్ట్రప్రభుత్వం అత్యాచారాలు చేస్తే తప్పకుండా రిపోర్టు చేయండి. ఎవరు నేరస్తులు అయితే వారిని శిక్షిస్తాము. అనసూయమ్మ గారు పంజాబు గవర్నమెంటు ఇచ్చిందని చెప్పారు. రూల్స్ ప్రకారం ఎంత ఇవ్వాలో ఏది ఇవ్వాలో అదిఇవ్వాలి. జైలులో వున్నప్పుడు ఎసంబ్లి ఫీజ్ ఇవ్వమంటే ఇవ్వడం కష్టం. పంజాబులో ఎలా ఇచ్చారో నాకు తెలియదు. ఏ రాష్ట్రప్రభుత్వము చేయనంత బాగా మన రాష్ట్రప్రభుత్వం చేసిందని మనవి చేస్తు 10-50 a.m.

న్నాను. ఇబ్బంది పెట్టాలని, రాజకీయంగా కక్ష తీర్చుకోవాలని లేదు. బేడీలు వేసే విషయం గురించి చెప్పారు. ఆ డిస్క్రిషన్ గవర్నమెంటుకు లేదు. ఎస్కార్టు అయ్యే పోలీసు అధికారి మీద వుంటుంది. పారిపోడని నమ్మకం పోలీసు ఆఫీసరు బేడీలు వేయనక్కరలేదు? పారిపోతాడనే అనుమానం వుంటే బేడీలు వేయవచ్చు. సాధ్యమయినంతవరకు హాండ్ కఫ్స్ వేయవద్దని చెప్పాము. కాని పారిపోయడనే అనుమానం వుంటే వేసే అధికారం పోలీసు ఆఫీసరుకు వుంది. అందులో గవర్నమెంటు ఇంటర్ ఫియర్ కాలేదు. సాధ్యమయినంత వరకూ పొరపాట్లు జరగకుండా, అత్యాచారాలు జరుగకుండా రాష్ట్రప్రభుత్వం చేసింది. జనార్దనరెడ్డిగారు అసెంబ్లిలో చెప్పకపోయినా బయట ఈ విషయం చెబుతారని నాకు తెలుసు.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—సత్యాగ్రహం చేసినవాడు తనంతట తాను పోతామనుకొనే సత్యాగ్రహం చేస్తాడు. అటువంటి వాడు ఎందుకు పారిపోతాడు ? అటువంటివారికి బేడీలు వేయడం సబబు కాదు.

శ్రీ జె. వెంగళరావు :—మీకు వేశారా ?

శ్రీ పి. జనార్దనరెడ్డి :—నా విషయం వదలిపెట్టండి. మా బోటి సత్యాగ్రహులకు వేశారు.

## NON-OFFICIAL BUSINESS.

### Non-Official Bill.

The Andhra Pradesh Medical Education Institutions Bill, 1977.

Sri M. Narayan Reddy :—Sir, I move for leave to introduce the Andhra Pradesh Medical Education Institutions Bill, 1977.

Mr. Speaker :—Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :—

"That leave be granted to introduce the Andhra Pradesh Medical Education Institutions Bill, 1977."

The motion was adopted and the Bill was introduced.

## NON-OFFICIAL RESOLUTIONS.

11-00 a.m. (The non-official resolutions Nos. 1, 2 and 3 mentioned in the agenda, standing in the names of Sarvasri M. Nagireddy, Nallapareddi Sreenivasulreddi and V. Srikrishna were not taken up as the Members were not present in the House).

re :—Re-instatement of all the prematurely retired employees in our state.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—అధ్యక్షా, నేను ఈ తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను.

"ఉద్యోగ విరమణ కాలమునకు ముందుగా ఉద్యోగ విరమణ చేయబడినటువంటి మన రాష్ట్రంలోని ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగములలో చేర్చుకునవలెననియు, అవశ్యకమయినచో నిర్దిష్టమయిన ఆరోపణలున్నది వ్యక్తులపై వారికి సమర్థించుకునుటకు సమానావకాశమిచ్చి ఇప్పుడున్న ఉద్యోగ నియమావళి ప్రకారం చర్య తీసుకొనవలెననియు ప్రభుత్వమునకు ఈ సభ సిఫారసు చేయుచున్నది.

మిస్టరు స్పీకరు:—తీర్మానము ప్రతిపాదింపబడినది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—అధ్యక్షా, ఎమర్జన్సి కాలంలో జరిగిన నియంతృత్వ ధోరణిలో ప్రభుత్వోద్యోగుల రిట్రెంచ్‌మెంటు జరిగింది. ప్రభుత్వోద్యోగులు ఎమర్జన్సిలో ఏమి చేశారో తెలియదు. ఉద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు ఉద్యోగంనుండి తొలగించేటప్పుడు కొన్ని రూల్సు వుంటాయి. ఆ రూల్సు ప్రకారం చేయాలి. ఎమర్జన్సీలో ఎందుకు రిట్రెంచ్ చేయవలసివచ్చిందని అడుగుతున్నాను. ఉద్యోగి సరిగా పని చేయలేదన్నా, లంచం పుచ్చుకున్నాడన్నా ప్రభుత్వానికి, ప్రజలకు విరుద్ధమయిన పనులు చేసినా మేము రిట్రెంచ్‌ చేయదలచుకున్నామని ముందుగా నోటీసు ఇచ్చి తరువాత రిట్రెంచ్ చేయడం జరుగుతుంది. ఏ రాష్ట్రంలోను జరగనంతగా మన రాష్ట్రంలో ఎక్కువగా వేల మంది రిట్రెంచ్ అయ్యారని అంటున్నారు. వారిలో కూడా ఎక్కువ మంది చిన్న ఉద్యోగులు. పోలీసు కానిస్టెబుల్స్ వున్నారు ఇప్పటికైనా వారిని తిరిగి పనులలోనికి తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పుడు ఎమర్జన్సీ పోయింది. నిన్న చరణ్‌సింగ్ గారు 42వ రాజ్యాంగ సవరణ తీసివేస్తామని చెప్పారు. ఎమర్జన్సీలో ఎన్నో ఘోరాలు జరిగాయి. జయప్రకాష్ నారాయణగారిని కూడా చంపటానికి జైలులోనే ఆ పని చేయదలచుకున్నట్లు ఆర్డర్సు తీసుకున్నట్లు చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు:—ఇట్ ఈజ్ రాంగ్. చరణసింగ్‌గారు ఆ మాట చెప్పలేదు. మీరు లేనిపోనివి చెప్పకండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—కాగితాల మీద లేకపోవచ్చు కాని, జైలులోనే జయప్రకాశ్‌వంటి మహా నాయకుని చంపే ప్రయత్నం జరిగినట్లు హోమ్ మినిస్టరు చరణసింగ్‌గారు చెప్పారు. ఎమర్జన్సీ కాలంలో నియంతృత్వ ధోరణినే అనుసరించారు. ఇక వాటిని కొనసాగించ కూడదు అని మనవిచేస్తున్నాను. ఏ మనిషి అయినా పొరపాట్లు చేయవచ్చు. కాని పొరబాటు చేశామని దిద్దుకోవాలి. ఇప్పటికయినా దానిని గ్రహించి ఈ ప్రభుత్వం తను చేసిన తప్పులను దిద్దుకోవాలని కాని తాను పట్టిన కుందేటికి ఆరే కాళ్ళు అని అంటే ప్రజలు సహించరు. ఎవరి మీదనయినా ప్రత్యేకంగా కేసులు వుంటే విచారించండి, అంతేగాని అందరినీ ఒకే విధంగా శిక్షించకండి. ఒకవేళ మీరు అవలంభించిన నిరంకుశత్వ ధోరణి, హింసా కృత్యాలు మంచివి అనుకుంటున్నారా అదయినా చెప్పండి

మీకు మీరే మంచిది అనుకోరు అని మనవి చేస్తున్నాను. మీ కాన్సియస్ ఒప్పుకోదు. భారతీయ ధర్మం ప్రకారం నడచుకొని ప్రజాస్వామ్య విలువలను కాపాడే ఏ మనిషి అయినా యిది పొరపాటు అని గ్రహిస్తాడు. వంద, రెండు వందలు సంపాదించే వుద్యోగి వుంటాడు. 20 ఏళ్లు వుద్యోగం చేసి పిల్లల పెండ్లిండ్లు చేయాలని వుంటుంది. సంసారములో యింకెన్నో బాధ్యతలు వుంటాయి. పెండిండ్లు చేయకుండా యిల్లు కట్టుకోకుండా రిటైరుమెంటు అంటే ఎంత యిబ్బంది వుంటుందో ఆలోచించండి. రిట్రెంచుమెంటు అనేది ఎమర్జన్సీలో చేసినా సరే ఏ కాలములో చేసినా పునరాలోచన చేస్తే మంచిది. ట్రిబ్యునల్‌కు రెవ్యూ కమిటీకి పోవచ్చుగదా అని చెబుతారు. రూల్సు ప్రకారముగా నోటీసు యిచ్చి వీడు వుద్యోగములో పనికిరాడు అనుకుంటే ఎప్పుడైనా రిట్రెంచ్ చేయవచ్చు. రివ్యూ కమిటీలో మంచి అని నిరూపించుకోవాలి. చెడ్డ అని నిరూపణ చేసి తీసివేస్తే ఒప్పుకుంటాను. వీడు చెడ్డవాడు రూల్సుకు భంగంగా నడిచాడు అని ఎక్కడా లేదు. చెడ్డ అనుకున్నప్పుడు రిట్రెంచ్ చేస్తే పర్వాలేదు. మంచి అని ప్రూఫ్ చేసుకోవాలంటే, అది తర్కం కాదని మనవి చేస్తున్నాను. ఉద్యోగుల విషయం, ఎమర్జన్సీలో చేసినా న్యాయసమ్మతం గాదు. ఎమర్జన్సీలో చేసిన కార్యకలాపాలను పున పరిశీలన చేస్తున్నారు. సవరిస్తున్నారు. రైల్వే స్ట్రయిక్‌లో తీసివేసినవారిని ఎంప్లాయిమెంటులో తీసుకుంటున్నారు. ఎమర్జన్సీలో ప్రభుత్వం చేసిన చర్యలను వుపసంహరించుకుంటున్నారు. కేసులు వుపసంహరించుకుంటున్నారు. కానిస్టిట్యూషనల్ ఏమెండుమెంట్సు సరిచేసుకుంటున్నారు, మన ఆంధ్ర ప్రభుత్వము వెనుకంజవేయకుండా ఎమర్జన్సీలో జరిగిన దుష్కృత్యాలను సరిచేసుకుంటే తప్పు ఏమీలేదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ జె. దామోదరరావు :—అధ్యక్షా, ఏ దేశాన్ని అయినా రాష్ట్రాన్ని అయినా సంస్కరించడం అవసరం. ఏ సంస్కరణ అయినా తన నుండి మొదలు కావాలి, తాను సంస్కరించబడి యితరులను సంస్కరించడం సరయినటువంటి పద్ధతి. అయితే యీ సంస్కరణలు తేవాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంటే మొదలు తన బ్యానర్ క్రింద వున్న పెద్దలు అధికారములో వుండి అధికార దుర్వినియోగము చేసి కోట్ల రూపాయలు సంపాదించినవారిని పదవీచ్యుతులను చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. కాని అది చేయలేదు. ప్రభుత్వ ఉద్యోగులను రిట్రెంచ్ చేయడం జరిగింది. కారణం ఏమిటి ? వారి శీలం సరయినది కాదు, కార్యదక్షత లేదు, కొందరు సోమరులు అన్నారు. అలా రిమార్కున్న వాళ్ళెవరో గానే ప్రూఫ్ చేయలేదు. ఎలాంటి ఎలిగేషన్సు వారిమీద పెట్టకుండా పదవీచ్యుతులను చేశారు. అది సరయిన పద్ధతి కాదు. యిది కేవలము రాజకీయ కక్షతో లేకపోతే ఏదో చెబితే వినలేదని రిట్రెంచ్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఒక సదభిప్రాయములో వుండాలి. వందమంది తప్పుచేసినవారు తప్పిపోయినా ఒక నిర్దోషి పాత్రం శిక్షించబడకూడదనే సిద్ధాంతముపైన ప్రభుత్వము నడవాలి. అది కాదని వేరే అవలంభిస్తే ఆ ప్రభుత్వానికి ఆరోగ్యకరమైనటువంటి లక్షణం కాదని మనవి

చేస్తున్నాను. ఫ్యాన్స్రీ బిహేవియర్ బాగా లేదని తీసి వేశారు, ఏమి తప్పు చేసి వుంటారు? బంగ్లాలో హాజరీ జవాన్‌ను తీసివేశారు, వాడికి బిచ్చం ఎత్తుకునే గతి పట్టింది. అటువంటివారు ఎందరో వున్నారు. రిట్రెంచ్ అయిన వారి స్థితి ఎలా వుంటుంది ఆలోచించండి, కేవలము వుద్యోగాలమీద ఆధారపడి వారి భార్యా పిల్లల పరిస్థితి ఏమైపోయి వుంటుందో అర్థం చేసుకోండి. ఇది సరైన పద్ధతి కాదు, మొత్తం జీతభత్యాలు యిచ్చి తిరిగి వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అయితే ఎమర్జెన్సీలో రాష్ట్ర ప్రభుత్వము వుద్దేశం అది కాదు. సెంట్రల్ గవర్నమెంటు ఆదేశానుసారం చేసిందని సంపూర్ణంగా భావిస్తున్నాను, కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మన ప్రభుత్వం నడిచేది వుంటే కనీసం యిప్పుడైనా కేంద్ర ప్రభుత్వం సరైన సూచనలు యిస్తున్నది. ఆ సూచనల ప్రకారం ఆ సూచనల ప్రకారము తప్పులు సవరించుకోడానికి అవకాశం వుంది. ఎమర్జన్సీలో చేసిన తప్పులనుయిప్పటికి సరిదిద్దుకోవడం లేదు. సత్యాగ్రహం చేసిన పిల్లలను యిప్పటికి కాలేజీల్లో చేర్చుకోకపోవడం ఎంత హాస్యాస్పదమైన విషయం. మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాలలో యింటర్మీడియేట్ చదువుతున్న, బి.కాం చదువుతున్న ముగ్గురు విద్యార్థులను తిరిగి కాలేజీల్లో చేర్చుకొనమంటే ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని ఆ కాలేజి అథారిటీస్ చెబుతున్నారు, ఆ పిల్లల గురించి మినిష్టరుగారికి తెలపడం జరిగింది, ఇప్పటికైనా వెంటనే ఆర్డర్సు యివ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం రిట్రెంచ్ చేసిన వారిని తిరిగి చేర్చుకోవాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్న పేట):—అధ్యక్షా ఈ తీర్మానము రాజకీయ దురుద్దేశముతో ప్రవేశపెట్టబడిందని వారి మాటల ద్వారా ప్రకటితమౌతున్నది. వాస్తవ దృష్టిలో సమస్యలను అవగాహన చేసుకొని మాట్లాడి వుంటే బాగుండేది, తమకు తెలుసు, రెండు మూడు సంవత్సరాలుగా వుద్యోగస్తుల గురించి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్మాణాత్మకమైనటువంటి నిర్ణయాలు. ఉద్యోగులు అడగకుండానే కావలసినటువంటి వేతనాలు, డి.ఎ. మొదలగునవి యివ్వడానికి 170 కోట్లు హెచ్చించిన విషయం విస్మరించి పూర్తిగా అత్యవసరపరిస్థితితో ముడిపెట్టి రాజకీయంగా చెప్పడం సమంజసము కాదు. ఇటీవలి కాలములో ప్రభుత్వం వుద్యోగులకు సంబంధించి క్లాసు ఫోర్ ఎంప్లాయిస్‌కు సంబంధించి తీసుకున్న నిర్ణయాలు — వారి మాటల్లో చెప్పాలంటే తెలంగాణా ఎన్.జి.ఓల కాన్ఫరెన్సులో వారు చెప్పిన మాటల్లో చెప్పాలంటే, యీ ప్రభుత్వం వుద్యోగులకు సంబంధించి—స్వర్ణయుగంఅని చెప్పిన మాటలను విస్మరించి అసత్యమైన విషయాన్ని సత్యదూరమైన విషయాన్ని చెబితే వాస్తవం ఎలా అవుతుంది? ప్రభుత్వం విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలుతీసుకొని చట్టాలు తెచ్చి అమలు చేయాలన్నప్పుడు బ్యూరోక్రసీ ద్వారా వాటిని వెంటనే అమలు చేయకుండా ఏదో విధంగా ఆలస్యం చేస్తున్నారు. ఈచట్టాల వల్ల ప్రభుత్వ నిర్ణయాలు అమలు జరగడం లేదు, ఆలస్యం జరుగుతున్నదనే విషయాన్ని వారు

విస్మరిస్తే దానికి సమాధానం చెప్పడం కష్టం. అధ్యక్షా, మన రాష్ట్రంలో జరిగినది ఒకసారి మీరు జ్ఞప్తికి తెచ్చుకోండి. అత్యవసర పరిస్థితిలో ఇదే సభలో మన రాష్ట్రంలో కంపల్సరీ రిటైర్‌మెంటులో కొంత ఆలస్యం అయినందుకు ఆ నాడు ఆ పక్షం, ఈ పక్షం అనకుండా ఈ ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తున్నది, ఎందుకు
11-10 a. m. వెనకాడుతున్నదని ఎంతోమంది గౌరవ సభ్యులు అన్నారు. ఆనాటి ప్రొసీడింగ్సు చూస్తే తెలుస్తుంది. ఉద్యోగస్థులను ముఖ్యమంత్రిగారు ఎందుకు వెనుక వేసుకొని వస్తున్నారని కూడా ఆనాడు అడిగారు. ముఖ్యంగా శ్రీ జనార్ధనరెడ్డిగారు వారి ఉపన్యాసం జ్ఞాపకం చేసుకుంటే తెలుస్తుందని మనవి చేస్తున్నాను. కొంత మంది ఉద్యోగస్తులను కంపల్సరీ రిటైర్‌మెంటులో తీసి వేసారు. ఎక్కడైనా ఎవరికైనా అన్యాయం జరిగితే జరిగి ఉండవచ్చు. రాష్ట్రం మొత్తం మీద జరిగిన దానిలో రాష్ట్ర యంత్రాంగంలో కొంత కదలిక జరుగలేదని చెప్పడానికి ఎవరూ సాహసించలేరని మనవి చేస్తున్నాను. ప్రతి డిపార్టుమెంటులోను ముగ్గురుఉద్యోగస్తులను పెట్టి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. డిపార్టుమెంటుకు సంబంధించిన అధికారికే వదలిపెట్టకుండా మిగిలిన అధికారుల స్థాయిలో విచారించి పక్షపాతం లేకుండా చేయాలని నిర్ణయం తీసుకున్నారు గౌరవ సభ్యులు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఇప్పుడు వారు ట్రిబ్యునల్సులో అప్పీలు చేసుకోవడానికి అవకాశం ఉంది కనుక ఈ విషయాన్ని వారు వాస్తవంగా ఆలోచించి దీనిని ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను. దానిని అవకాశంగా తీసుకొని ఎమర్జన్సీకి ముడిపెట్టి ప్రతిసారి వ్యక్తుల పేరు పెట్టి దూషించడం మంచిది కాదు. ఆ విధంగా ఆలోచిస్తే పీకర్ సెక్షన్సు గురించి గాని ఉద్యోగస్తుల గురించి కాని తీసుకున్నటువంటి ప్రభుత్వ నిర్ణయాల గురించి ప్రజలలో ఎటువంటి కాన్ఫిడెన్సు ఉందో చెప్పవలసిన అవసరం లేదు. మొన్న ప్రజల ముందుకు వెళ్ళినప్పుడు ప్రజలలో కాన్ఫిడెన్సు ఏ విధంగా ఉందో మనకందరికి తెలిసిందని మనవిచేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ గౌరవ సభ్యులు దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ విజయశిఖామణి :—అధ్యక్షా, రిఇన్‌స్టేట్ ఆఫ్ రిట్రెంచ్‌డు ఎంప్లాయీస్ అనేది ఈవేళ ఎడిబేటు. గౌరవసభ్యులు శ్రీ పురుషోత్తమరావుగారు మాట్లాడుతూ దానిని విత్‌డ్రాచేసుకోమని చాలా ఉదారంగా చెప్పారు. అదే పొలిటికల్ రిట్రెంచ్‌మెంటు అయితే పొలిటికల్ అనెంప్లాయిమెంటు అంటే ఏమిటో వారికి అర్థం అయ్యేదని మనవి చేస్తున్నాను. ఏ అర్హతలు లేని పొలిటీషిన్‌కు రిట్రెంచ్‌మెంటు లేనప్పుడు ఒక అర్హత, యోగ్యత కలిగిన వ్యక్తి ఎస్.ఎస్.ఎల్.సి., బి.ఎ., బి.కాం. చదివిన వారిని, అన్ని క్వాలిఫికేషన్సు ఉన్న వారిని మనం సర్వీసులోకి తీసుకొని వారికి ఎటువంటి నోటీసు లేకుండా కంపల్సరీ రిటైర్‌మెంటు చేయడం జరిగింది. ఈ ఎమర్జన్సీలో ఈ హోం డిపార్టుమెంటును మన ముఖ్యమంత్రిగారు చాలా చక్కగా నిర్వర్తించారని పేరు. ఆ పర్యవ్యాతులను ఎంప్లాయిస్‌మీద కూడా పెడితే వారి భార్య పిల్లలు, వారిమీద ఆధారపడిన కుటుంబాలు ఏమౌతాయో ఒక సారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఈనాడు చెల్లి ఉన్న కుటుంబాలు ఉన్నాయి. పెళ్ళిళ్ళు కాకుండా ఆగిపోయిన కుటుంబాలు

ఉన్నాయి. ఆర్థికంగా కుంటుపడిన కుటుంబాలు ఉన్నాయి. ఈనాడు వీధుల వెంట తిరుగుతున్న కుటుంబాలు ఉన్నాయి. ఒకసారి ఉద్యోగస్తుల కంపల్సరి రిటైర్ మెంటు గురించి ఆలోచిస్తే ముఖ్యంగా రాజకీయ కారణాలపైన లేక పై అధికారి పగయివేటు పనులను, ఆజ్ఞలను ఉల్లంఘించిన వ్యక్తులమీద కక్ష సాధించ డానికి మన రాష్ట్రంలో రిట్రెంచ్ మెంటు పెట్టారేమోననిపిస్తున్నది. రిట్రెంచ్ డు ఎంప్లాయీస్ గాథలను పాఠకులకు గాథలుగా ఉంటాయని మనవిచేస్తున్నాను. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. ఈనాడు ట్రిబ్యునల్సుకు అప్పీలు చేసుకోవచ్చు అన్నారు. వారిని రిట్రెంచి చేసేప్పుడు వారికి ఏవిధమైన అవకాశాలు ఇవ్వలేదు. ఎన్నో అర్హతలు కలిగిన వ్యక్తిని, 20, 21 సంవత్సరాల జీవితంతో దృఢపడిన వ్యక్తిని రిటైర్ చేసారు. వారు ఇళ్లు కడుతూ కడుతూ ఆపి వేసారు. పెళ్లిళ్లకు కూర్చుంటు కూర్చుంటు పీటలమీద నుంచి లేచి పోయారు. మనం ఉద్యోగావకాశాలను కల్పించలేకపోతున్న ఈ తరుణంలో కొంతమందిని నిర్దాక్షిణ్యంగా తీసివేయడం. ఈ ఎమర్జన్సీ ఇంకా మిగిలిపోయి ఉండడం శోచనీయం. కేంద్రంలో కొత్త ప్రభుత్వం స్థాపించబడిన తరువాత దాని అడుగుజాడలలో నడవడం కూడా మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయం. ఇంతకుముందు రిట్రెంచ్ డు ఎంప్లాయీస్ యొక్క బాధలను గురించి ముఖ్యమంత్రిగారికి వారు మెమోరాండములు ఇచ్చి ఉన్నారు. ట్రిబ్యునల్సుకు నివేదించారు కారణాలు ఏమైనప్పటికీ వారిని వెంటనే రిఇన్ స్టేట్ చేయాలి. తరువాత వారిమీద ఇండివిడ్యువల్ కేసెస్ తీసుకొని వారు అనర్హులు అన్నప్పుడు తప్పనిసరిగా వారిమీద యాక్షన్ తీసుకోనడం, తప్పనిసరిగా వారిని ఇంటికి పంపించడం మంచిదని నేను భావిస్తున్నాను. మనకు పొలిటికల్ రిట్రెంచిమెంటు లేదు. పొలిటికల్ అనెంప్లాయిమెంటును సాల్వు చేయడానికి మనం ఎన్నో బాధలు పడుతున్నాము. ప్రతిఒక్కరికి ఒక అధ్యక్ష పదవి, ప్రతి ఒక్కరికి ఒక కార్పొరేషను, ప్రతిఒక్కరికి ఒకవ్యవస్థను క్రియేట్ చేసిపొలిటికల్ ఉద్యోగాలు మనంకల్పిస్తున్నాం. అతను చదువుకున్న వ్యక్తి, అర్హతకలిగినవ్యక్తి జీవితంలో ముందుకు రావలసిన వ్యక్తి, ఆ సర్వీసులో సెటిల్ అయిన వ్యక్తి. అటువంటి వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా తీసివేయడం ఈ ప్రభుత్వంయొక్క వైఖరికీ, ఈ ప్రభుత్వంయొక్క నిర్ణయాలకు ప్రజాస్వామిక చట్టాలకు, ప్రజాస్వామిక నాందికి విరుద్ధంగా ఉందని భావిస్తున్నాను. ఇందులో ఏవిధమైన పట్టింపులు లేకుండా ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్ మెంటులో రిట్రెంచ్ డు ఎంప్లాయీస్ నందరిని మళ్లి మేము రిఇన్ స్టేట్ చేస్తున్నాము. ఇండివిడ్యువల్ కేసులు ఉంటే వాటిని విచారించి వ్యక్తిగత నిర్ణయాలు తీసుకుంటాము అని ముందుకు వస్తే వారి రాజకియ చతురతకు చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాను, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత కాలం ఉంటుదో ఎవరికి తెలియదు. కనుక ముఖ్యమంత్రిగారు అటువంటి స్టేట్ మెంటు చేయాలనీ రిట్రెంచ్ డు ఎంప్లాయీస్ తరపున విన్నవించుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

Sri A. Sriramulu :—Mr. Deputy Speaker; There seems to be a wrong impression in some of the friends on that side that we are

trying to make this a political issue. This is certainly not a political issue. This is purely an administrative problem. Let not any body read politics into administrative question.

This position developed during emergency and however much the Government may say or the Chief Minister may say that it is not the product of emergency—I have orders issued by the Government for premature retirement of Government employees who have reached the age of 50 or who have completed 26 years of service should be undertaken in the context of national emergency. In Government orders issued from time to time, the phrase 'national emergency' has been very frequently and freely used and so it is not correct to say that it is not a product of emergency.

The whole question will have to be looked at from a different angle. One is, there are specific rules and regulations in regard to the recruitment and conditions of service of persons recruited to posts and service under the State. Article 309 is very specific. I shall read this particular Article because this is not only an administrative problem but this is also a legal problem. Article 309 says: "Subject to the provisions of this Constitution, Acts of the appropriate Legislature may regulate the recruitment, and conditions of service of persons appointed, to public services and posts in connection with the affairs of the Union or of any State". Constitution came into being in the year 1961. Though 26 long years have gone, no State Government, not even the Central Government thought it necessary and desirable to bring forward legislative enactment governing the conditions of services, recruitment by means taking persons into public service. Here is the Constitutional mandate that the Government exercising its executive power cannot simply go on altering the rules and annuling the regulations therein according to choice. But yet the Government has been able to exercise this provision. The provision says : "Provided that it shall be competent for the President or such person as he may direct in the case of services and posts in connection with the affairs of the Union and for the Governor of the State or such person as he may direct in the case of services and posts in connection with the affaies of the State, to make rules regulating the recruitment and the conditions of service of persons appointed....". This proviso was meant to be a transitional provision because the framers of the Constitution at that time felt that a Constitutional directive should be given to every State Government and also the Central Government for all rules and regulations covering this wide spectrum in recruitment which may become a practical difficulty. So, the framers of the Constitution felt the President of India and the Governor of the State should be authorised

to exercise his legislative power and issue instructions, amend rules and regulations so that administration does not come to a halt. Unfortunately the Governments have chosen to simply exercise the powers conferred on the Governors under this proviso. Every order is issued in the name of the Governor. Every order issued in regard to the conditions of service, by the Government says 'in exercise of the powers under Art. 309'. I request this Government and the Chief Minister to consider it very seriously as to why this Constitutional provision which is a mandatory provision for the rules and regulations covering conditions of service of persons recruited to the State service was changed in the form of a legislative enactment? I call it Sir, an excessive delegation of executive power. It involves the responsibility of the members of the Legislature and in the exercise of its power and all sorts of orders, regulations have been issued.

According to the rules in force 55 years is the age of superannuation. This is a very peculiar phenomenon in this South, Andhra Pradesh, Madras, Kerala and Karnataka. These four States have prescribed 55 years as the age of superannuation. Go to Maharashtra, it is 58 years. In almost all the Northern States the age of superannuation is 58 years. Why it has been prescribed as 58 years because the longevity of life has increased. The medical care that we have provided contributes to the health to work even after 58 years. According to expert opinion who have gone into this particular problem whether a man is useful at the age of 55 years. A man becomes mature after nearly 25 years or 30 years of service. His talent must be utilised after 55 years. These 3 years he does immense service to the Government because he goes through so many changes; ultimately his wisdom, his decision-taking, his acumen—all these things—faculties develop within a period of 25 years. That is why in most of the State Governments in the country they have prescribed 58 years as the age of superannuation. But in our State, the age of superannuation is 55 years, thinking that 55 years is too long a period, our Government, utilising this national emergency and with the approval of the Government of India fixed it as 55 years. I have got the Premature Retirement Rules issued by the Government. In the very first paragraph it is stated 'in the context of the national emergency, these rules are being issued'. The object is very laudable. I am not opposing the object because no Government could take these useless and horribly corrupt persons. Even if day after tomorrow another Government comes, we should not encourage this. What exactly is the methodology and procedure evolved? Sir, I expected that this extraordinary power would be very carefully and vigilantly utilised but I am very much disappointed. Most of the men known 11-2● a.m.

for their corrupt practices, who have constructed palacious buildings in Hyderabad City, they are very comfortable now and who are supposed to be thoroughly honest, competent, efficient are removed. Some of them, even after retirement got rehabilitated at the hands of our Government. This is the paradoxical situation. This is the breach. A very important provision, power, an extraordinary power acquired by the Government was very badly used. I request the Chief Minister to visit the palacious buildings of some of the top officials. This one is itself is sufficient if at all these rules have been properly, effectively used to weed out corrupt persons or corrupt men. Go to Ashoknagar, Banzaara Hills, most of the top officers who have earned lakhs and lakhs if not millions, they have constructed buildings. Not one of them have been weeded out. Who has been weeded out, who has been retired, who has been the victim of the illegal power acquired by the Government? Police constables, peons, clerks, typists. I am asking the Chief Minister a direct question, even if he is convinced that they are men of doubtful integrity, what exactly is the magnitude of it A peon taking Rs. 5 or Rs. 2 or a Process Server may take Re. 1 tip. We cannot call it bribe. This petty and negligible amount can be ignored in our social life because this is part of our society. In America it is accepted. These are known as tips. When we go to the restaurants tips are being offered to the extent of Rs. 100 and a minimum of Rs. 10 tip is there, in Hyderabad. This doubtful integrity has become a formidable principle with these Process Servers, Police Constables, the Peons, the clerks to be prematurely retired at the age of 50 years. They have been very badly misused and abused. Though the intention is good, implementation is very bad.

What is the result of the implementation of these rules? A person has been punished to inflict a penalty there is Article 311 of the Constitution; No Government, no executive authority can inflict a penalty without following the procedure. Article 311 is very clear in the Constitution which says that adequate reasonable opportunity should be given and the man who is going to be punished, retired or weeded out must be given an opportunity to explain and he should be give facts as to why the Government is proposing to remove him, the case evidence and all those things we will have to give. Unfortunately utilising the emergency, the Government has given good bye to this procedure because all these Articles of Fundamental Rights are suspended during Emergency. Even Now, I have a very strong belief that if these rules are challenged they will be struck down as violative of Art. 34, Art. 14 and Art. 309. This the legal position I am able to comprehend.

What is the ground for premature retirement—in public interest without any opportunity. I want to know what is the public interst that is served by the process server, peon, cleark, leaving most of the Heads of Departments who have made millions of rupees. Come to the practical aspect of it. I quote a very striking example of this public interest. An officer of Deputy Commissioner of Excise was to retire in 10 days' time. If 10 days time has been allowed to go, he would have retired without any claim. But he was given three months salary and compelied him to retire. I am asking the Chief Minister what exactly is the public interest by paying him Rs. 6,900 ? He would have automatically retired if he allowed 10 days.

These Rules stated that these men who have been prematurely retired shall not be eligible for further appointment. This is the question which the Government should seriously consider. Certain indiscriminate and unscrupulous orders have been issued by the most incompetent and bureaucrat we have in this State.

A delegation of these Prematurely retired employees met the Chief Minister. I do not want to blame the Chief Minister. He took up the subject and the matter was left to the subordinates and executive Officers. So many committees at so many levels have been set up. I am sorry to say that most of these people who are the Committee, they did not properly examine the cases. I know, in several cases, they looked into the confidential report,s the so-called personal files. What is a personal file? A superior office write somthing about his subordinate. One senior I.A.S. Officer, who is now in Government of India, Mr. Kamath—he was Collector in our State—when I referred to the personal files, made an excellent observation. He said, a personal file, a confidential report is a record to show the conduct of the Report-Officer and not the character and conduct of the Officer on whon he reports. So, the personal file reflects the thinking of the Reporting Offiicer. Suppose, the subordinate is not attending to work or lacks any executive capacity, I can give remarks. I shall quote one other very amusing remark made by a Deputy Commissioner in the personal file of a clerk: ' I am told this clerk is lazy'. Let the Chief Minister derive come amusement from these remarks. I can quote hundreds of such remarks. I am asking who is lazy ? It is the Deputy Commissioner who did not care to see the clerk. 11-30 a.m.

Such remarks have become the basis for pre-mature retirements. This matter has been referred to the Government. A submission was also made to the Chief Ministe. Is it on sound principles ? Is it advisable to defend upon such remarks ? If there are adverse remarks

in the personal files, they should be communicated to the person concerned. They were not not commnicated to the persons. I do not say that all these 4,500 are good. Some of them may be corrupt. If they are corrupt, there is a normal procedure. Frame charges against them. Entrust the matter to the A.C.B. Let them investigate and give a charga sheet. If the charges are proved, dismiss them according to the rules and procedure. Then, we are not going to come in your way. We shall not come to the Government or approach the Chief Minister. Our only point is that the entire procedure has not been adopted by these Committees.

As far as the Government is concerned, it is losing the valuable services of an experienced person who served in the government for about 25 years. How much investment has been made on these persons ? Should we lose 5 years of their valuable services after all the investment made? The investment we made on them have become absolutely useless. The Government is losing 5 years of their valuable services. That is why, I say, it has become a sort of purposeless investment that we have made on them in training for their posts. After serving 25 years, they have now become useless. For about another 5 years, their valuable services could be utilised. So, I appeal to the Chief Minister to magnanimously reinstate all of them. Issue charge-sheets. Give them an opportunity and follow the procedure, Then, you can remove all these employees if you are convinced that all of them are corrupt, and incompetent. If the Chief Minister want to test the competency and to want to decide about the incompetency, etc., I have a submission to make, Sir.

Most of the I.A.S. officers alloted to our State are not suitable incompetent. This is my personal and honest opinion. It depends upon the approach of individuals. Incompetency may not become a decisive factor. Corruption may become a decisive factor. So, I would appeal to the Chief Minister to look into the matter from a very practical and realistic angle, from humanitarian aspect and not to stand on the principles of prestige. There is no involment of prestige of the Chief Minister or the Government here, So, I once again appeal to the Chief Minister to accept the Resolution and reinstate all the pre-maturely retired employees. If there are any corrupt employees, take action according to the prescribed procedure.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ముఖ్యమంత్రిగారు వారికి హామీ ఇచ్చినట్లుగా ఉంది. వారు స్ట్రయికు కాలాఫ్ చేశారు. ముఖ్యమంత్రిగారు చాలా దయగల వారు. వారు హామీ ఇస్తే పూర్తిగా చేస్తారనే నమ్మకం నాకు ఉంది. ఇప్పటివరకు కంపల్‌సరీగా రిటైరు చేయబడ్డవారు ఒకరూ, ఇద్దరూ కాదు. 4,600 మంది ఉన్నారు, వారిని కారణము చెప్పకుండా రిటైరు చేయడం జరిగింది. వారికి చెప్పుకోడానికి చాన్సు ఇవ్వలేదు ఛాన్సు ఇవ్వాలి. ఎంతో సర్వీసుచేసి 50 సంవత్సరాలు వచ్చాయని కొందరిని ఏ కారణం లేకుండా రిటైరు చేసేశారు. వారంతా కరప్టు, ఇనెఫిసియంటు అని నేను అనుకోను. అటువంటి వారు మన దగ్గర కూడా ఇప్పుడు ఉన్నారు. అది ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. మరి వారు వీరి మీద ఏమి ఏక్షను తీసుకుంటున్నారు. ఇప్పుడు రిటైరు అయిన వారి పరిస్థితులు ఒకసారి గమనించమని కోరుతున్నాను. వారికి 5, 10 సంవత్సరముల సర్వీసు ఇంకా ఉండగా రిటైరు చేసేస్తే వారి పిల్లలు అందులో చదువుకొనే వారు, పెళ్ళీడు కొచ్చిన వారు ఉంటారు. వారి పరిస్థితులు ఈ నాడు చూస్తేఎవరికైనా బాధాకరంగా ఉంటుంది. వారి పరిస్థితులను గురించి ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇంతవరకు ఈ రిటైరు చేసిన వారిలో 200 మందిని రీఇన్‌స్టేటు చేశామన్నారు. ఈ నాడు అపోజిషను ప్రభుత్వము అధికారంలోకి వస్తుంది అనుకున్నామా. కనని వినని విషయం. అటువంటి సంఘటనలు జరుగుతూ ఉంటాయి. వీరందర్ని కూడా ఎమర్జన్సీలో తీసేసారు. ఎన్నో చేసినటువంటి ఇందిరాగాంధీగారిని ఈ వేళటి దినము తిట్టాలి అన్న మాట లేదు. చేసినటువంటివి చెప్పాలి కదా. మరువరాని మాటలు స్త్రీలను కూడా జైళ్ళలో పెట్టారు. గ్వాలియర్ మహారాణిని కూడా పెట్టారు. ఒక స్త్రీ అయి ఉండి కూడా కనికరం లేకుండా వారిని పెట్టిన హింసలు వారికి ఇచ్చినటువంటి ట్రీట్‌మెంటు అంతో ఇంతో కాదు. ఇవాళ్టి దినము అవన్నీ చెప్పాలంటే మనమందరము సిగ్గుతో తలవంచుకోవాలనేటటువంటి పరిస్థితి ఉంది. ఆ విధంగా మనము పెట్టాము. ఈ ప్రభుత్వం పోయి వేరే ప్రభుత్వము వస్తుందని మనము అనుకోలేదు. నేను పోతే నా కొడుకు వస్తాడు అనే ధోరణిలో ఎన్నో హింసలు పెట్టినాము. ఇవి అన్నీ మనకు తెలిసిన సంగతులే. అవి అన్నీ మరువకూడనివి. ఇందులో కరప్టు ఫెల్లోస్, బాడ్ రికార్డు ఉన్న వారిని తీసేసాము అన్నారు. అటువంటి వారి మీద ఏక్షను తీసుకోండి. వారి విషయంలో మేము మిమ్ములను బాధ పెట్టము. కాని అందరూ అటువంటి వారు ఉండరు. నేను పెరోల్ విషయంలో మీ దగ్గరకు వస్తేసే మీరు ఎంతో దయితో ఎంతో మందిని పెట్టిన సంగతి నాకు తెలుసు. నేను 1, 2 నెలలు వదలి పెట్టమని అడిగితే మీరు నామాట కాదనకుండా వదలిన ఘటనలు ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు అయినా మిమ్ములను విమర్శించాలని మాకు లేదు. ఎమర్జెన్సీలో మీకు సెంట్రలు నుంచి ఉత్తరువులు వచ్చాయి, మీరు ఫాలో అయ్యారు. కరప్టు ఆఫీసర్సు సంగతి చూస్తే ఈ రోజు కూడా కరప్టు ఫెలోస్ ఎంతో మంది ఉన్నారు. శివారెడ్డిగారి విషయము చూస్తే ఒకేసారి ఆయనకు మూడు సంవత్సరములు ఎక్స్‌టెన్‌సన్ ఇచ్చారు.

శ్రీ జె. వెంగళరావు:—ఆయనకు మనము ఉద్యోగము ఇవ్వలేదు. ఫ్రీ ఆఫ్ సేలరీ చేస్తున్నారు.

11-40 a.m. శ్రీమతి ఈశ్వరీబాయి — ఇటువంటి పేర్లు ఎన్నయినా చెప్పవచ్చు. ఇటువంటి మనుష్యులు ఎంతోమంది వున్నారు. పెద్ద అఫిషియల్స్, వున్నారు, ఎం ఎల్.ఏస్‌లో కూడ వున్నారు. మీకు తెలుసు, ముందుముందు ఏమీలేనివారు తరువాత నాలుగు లక్షలు పెట్టి బిల్డింగ్స్ కట్టుకున్నవారు. ఎం.ఎల్.ఏస్ లో కూడ వున్నారు. వారికి ఈ ఆదాయం అంతా ఎట్లా వస్తున్నది? ఇటువంటిది మనం ఇగ్నోర్ చేస్తున్నాం, వీరి గురించి పట్టించుకోవడం లేదు. గవర్నమెంటు సర్వీసు చేస్తూ, ఏ డిస్ట్రిక్టుకు వేసినా అక్కడికి పోయి, భార్య ఒకచోట భర్త ఒకచోటవుండి ఎన్నో బాధలు పడుతూ మీకు సేవ చేస్తున్న ఎల్. డి. సిలు, యు. డి. సిలు వీరిని ఈలాగ విధంగా చేయడం ఎంతో అన్యాయం. అందువలన కనికరించి ఆ విధంగా బాధలు పడుతున్న వారిని తిరిగిసర్వీసులోకి తీసుకొని వారికి న్యాయం చేకూర్చవలసిందిగా నేను మనవి జేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— అధ్యక్షా, ఈ సమస్యపై పెద్ద ఉపోద్ఘాతం అవసరం. ఎందుకంటే—చాలాకాలంగా మనం యీ విషయం చర్చిస్తూనేవున్నాం. పోతే, చాలాసార్లు కూడా మన ముఖ్యమంత్రిగారు హామీలు యిస్తూనేవున్నారు— న్యాయం చేస్తామని, ఎంతవరకు న్యాయం జరిగింది, ఎంతమందికి న్యాయం జరిగింది? అనేది మనం ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారి ఇంటెన్షన్ మంచిదేగాని ఇంప్లిమెంటేషనులో అది జరుగుతున్నదా, లేదా ? అనేది చూడాలి.

ఇది మరి, ఎందుకు జరిగింది ? అనే ప్రశ్న వేస్తే- దానికి యిప్పుడు ఆన్సర్ చెప్పడం కష్టం. ఇదంతా ఎమర్జెన్సీలో జరిగిన విషయం. ఎమర్జెన్సీ కాలంలో చాలా పిచ్చి పనులు జరిగినవి. ఆ పిచ్చి పనుల్లో యిది ఒకటి. ఆనాడు పిచ్చిపనులు ఎట్లా జరిగాయో, ఏమేమి జరిగినాయో, అవన్నీ యీ సందర్భములో చెప్పనక్కరలేదు. వందలు, వేలు పిచ్చిపనులు జరిగాయి. దేశం మొత్తము మీద లక్షలాది పిచ్చిపనులు జరిగినవి. అందులో యిది ఒకటి. అయితే, ఇందులో వున్న ఘోరం ఏమిటంటే- ఒక మంచి పనిచేస్తున్నాము అనే కవర్‌లో చాలా దుర్మార్గమైన పనులు జరిగినవి. అదే యిందులో వున్న విచారికరమైన విషయం, లంచగొండులను తీసివేస్తున్నాం; లేక ఎడ్మినిస్ట్రేషను స్ట్రీమ్‌లైన్ చేస్తున్నాం, అందులో వున్న చెత్తాచెదారం పరిపాలేస్తున్నాం, సర్వీసెస్ క్లీన్ చేస్తున్నాం, డెట్టాల్ పెట్టి కొడుతున్నాం అనే పేరుతో ఘోరదురంతాలు జరిగాయి; హృదయ విదారకమైన సంఘటనలు జరిగాయి. ఇంటెన్షన్ మంచిదే కావచ్చు. కాని అది ఇంప్లిమెంటేషన్‌లోకి రాలేదు. కాని ఎప్పుడు ఏది మన ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వచ్చినా హార్డు కేసెస్ నా దృష్టికి తీసుకువస్తే నేను న్యాయం చేస్తాను అంటున్నారు. మరి అయన దృష్టి ఎంత దూరం పోతుందో, ఎన్ని కేసుల మీదకు పోతుందో మనం చెప్పడం కష్టము. వారు కూడ మానవమాత్రులే, కాని వారి నీడన జరిగే అన్యాయాలు ఎన్నో చెప్ప డానికి వీల్లేదు. చాలా ఘోరాలు జరుగుతున్నాయి. ఈ విధముగా తీసివేసి దానిలో హైదరాబాదు సర్వీస్ రూల్స్ 292, 293 అవి అమెండు చేశారు. అది 4-8-75 న అమెండుమెంటు కారీజాట్ చేసి. జి. ఒ. యిష్యూ చేశారు. జి. ఒ. యం. యస్. 198 అని. దానిక్రింద 25-8-75 న హాటుడున్యుట్ అని ఒక.

ప్రొసీజర్ లే డౌన్ చేశారు. ఆ ప్రొసీజర్ లేడౌన్ చేయడంలోనే ఒక లోపము వుంది. అదేమిటంటే — ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన అధికారిగాని, అంతకు యీక్వల్ అయిన యింకొక డిపార్టుమెంటు యొక్క ఇద్దరు అధికారులతోగాని కమిటీని ఫార్మ్ చేయాలి. కమిటీని ఫార్మ్ చేసి, వారు ఎవరి పేర్లు చెబుతారో వాటిని వారు పరిశీలిస్తారు. పైగా యిందులో వున్న యిన్‌స్ట్రక్షన్స్ ఏమిటంటే — జి.ఒ. యం.యస్. 210 లో గైడ్‌లైన్స్ యిచ్చారు. మెబిరిట్లెర్డు విత్‌వుట్ ఎసైనింగ్ ఎనీ రీజన్ — అన్నారు; అంటే యిందులో రీజన్ యివ్వడానికి వీల్లేదు అని స్పెసిఫిక్‌గా యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. ఎంత ఎమర్జెన్సీ అయినప్పటికి కూడా రీజన్ యివ్వకుండా సర్వీసులో నుంచి తీసివేయడమనేది ఎంతవరకు న్యాయమో తమరు ఆలోచించండి. తమకు తెలుసు — కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజను ప్రకారంగా ఒక ప్రొసీజర్ వుంది ఎవరిని తీసివేయాలన్న, ఆ ప్రకారంగా చేయకుండా — విత్‌ఔట్ ఎసైనింగ్ ఎనీ రీజన్ — అని స్పెసిఫిక్‌గా యిచ్చి, తీసివేశారు. ఈమధ్యనే ట్రిబ్యునల్‌లో కూడ ఒక కేసు వచ్చింది. అందులో ఒక గవర్నమెంటు ఆఫీసరును హి యీజ్ ఎ మాన్ ఆఫ్ బాడ్ రెప్యుటేషన్ — అని తీసివేశారు. వారు ట్రిబ్యునల్‌కు వెళ్ళారు. వారు దానిపై కామెంట్ కూడా చేశారు. నేను యిది వరకు కూడా ఒకసారి మనవిచేశాను. 'బాడ్ రెప్యుటేషన్' అనేది గ్రౌండ్ అయినట్లయితే — తమరు ఆ వర్డింగ్ గుర్తించాలి; బాడ్‌రెప్యుటేషన్ అని చెప్పారు. రెప్యుటేషనే మనం బేసిస్‌గా తీసుకుంటే ఎంతమంది వుద్యోగాలలో పనికివస్తారు? ఎంతమంది ఎం.ఎల్.ఎస్.గా పనికివస్తారు? ఎంతమంది మంత్రులుగా పనికివస్తారు? ఎంతమంది పెద్ద పెద్ద ఆఫీసర్సుగా పనికివస్తారు? తీసివేసేటప్పుడు కనీసం సరే అనడానికయినా దగ్గరగా వుండాలి. ఇటువంటి కేసులు చాలా వున్నాయి. ఇంక, యీ కమిటీ ఎట్లా ఫార్మ్ చేస్తారు? డిపార్టుమెంటల్ మాన్‌ను వేశారు. మొదటి నుంచీ యీ హౌసులో మేము మొత్తుకుంటూనే వున్నాం. ఎందుకంటే నిజంగా మీరు దీనిని స్ట్రీమ్ చేయదలచుకుంటే — ఆ డిపార్టుమెంటల్ మాన్‌ను అందులో వుంచకండి. ఇతర డిపార్టుమెంట్సు వారిని తీసుకువచ్చి ఆ కమిటీలో వేయండి. ఆ రికార్డ్సు వారికి యివ్వండి. వారిని పరిశీలించమనండి. ఉదాహరణకు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషనులో పనిచేస్తున్నవారిని తీసివెయ్యదలచుకున్నప్పుడు పి. డబ్ల్యు. డి. వారిని వెయ్యండి, ఆ డిపార్టుమెంటు నుంచి వేయకండి. ఇంకొక డిపార్టుమెంటు నుంచి వెయ్యండి, వారిని డిసైడ్ చెయ్యమనండి. వారయితే ప్రెజుడిస్ లేకుండా చేస్తారని మొదటినుంచీ యిక్కడ చెప్పడం జరుగుతున్నది. కాని డిపార్టుమెంటు మాన్‌ను వేశారు. అదే హోదాలో వున్న మరొక యిద్దరిని వేశారు. ఆ ఇద్దరూ ఏమిటి చేస్తారు? వారికి తెలియదు కాబట్టి, డిపార్టుమెంటల్ మాన్ వారిని గైడ్ చేస్తారు. వారు తీసివెయ్యమంటే తీసి వేస్తారు. అంతేగాని, ఇండిపెండెంటుగా ఏమీ చెయ్యలేరు. ఈ విధంగా జరుగుతుంది. అందుకనే మేము మొదటి నుంచీ చెబుతూ వచ్చాం. డిపార్టుమెంటల్‌గా వున్నవారిని వేయడంవలన వారు ప్రెజిడిస్‌తో వారిపైవున్న కోపంపెట్టుకొని చేస్తారు. ఆ విధంగా చాలా కేసెస్ వున్నాయి. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. పి.డబ్ల్యు.డి లో కుర్రా రామమోహనరావు అనే

ఇంజనీర్ వున్నాడు. ఈ కురాశ్రీ రామమోహనరావు చాలామందికి తెలిసిన వ్యక్తి. దాదాపు యితనికంటే ఆనెస్ట్ మాన్ యింకొంకరు వుండరని అందరికీ తెలుసు. అటువంటి రామమోహనరావును తీసివేశారు. అట్లాగే శ్రీరామ మూర్తి అనే ఇంజనీరు వున్నాడు. ఈయన త్వరలో సి.ఇ. కాబోయే పరిస్థితిలో వున్నారు. వీరిద్దరిని కారణం లేకుండా, కారణాలు చెప్పడానికి వీలులేదని చెబుతూ తీసివేశారు. వీరిని తీసివేయడానికి గల కారణమేమిటి? ఎందుకంటే ఇప్పుడువున్న సి.ఇ. కృష్ణమోహనరావు గారికి యిష్టంలేని వారు వీరు. కాబట్టి తీసివేయమన్నారు. తీసివేశారు. వీరిపై మనం ఎవరికి మొరపెట్టుకోవాలి? ముఖ్యమంత్రిగారికి మనవిజేసుకోవాలి. వీరికి న్యాయం జరగలేదు. రామ మోహనరావు అనే ఆయన యీ దేశం వదిలివెళ్లిపోయాడు నాకు యిక్కడ న్యాయం జరగదు అని వెళ్లి పోయాడు అమెరికాకు.

అట్లాగే, ఎడ్యుకేషను డిపార్టుమెంటులో రంగారావు అనే ఇంగ్లీషు లెక్చరర్ ను తీసివేశారు. ఈయన చాలా ఎఫిషెంట్, హానెస్టుమాన్. ఇంతకంటే హానెస్టుమాన్ వుండడు. ఇటువంటి ఆయన్నుకూడా ఊరికే, కారణం కూడా చెప్పకుండా తీసివేశారు. ఆ రోజుల్లో సెక్రెటరీగా రాజగోపాల్ అనే ఒక పెద్ద మనిషి వుండేవాడు. ఆయనకు యీయనంటే యిష్టంలేదు కాబట్టి, రంగా రావుగారిని, రోషయ్యగారిని తీసివేశారు. ఇటువంటి ఘోరాలుఅనేకం ప్రతి డిపార్టు మెంటులో చూసినా వున్నాయి. అట్లాగే, పెద్దవారేగాక, చిన్నవారి గురించి కూడా యిదే పరిస్థితి ఉన్నది. మా గుంటూరు మునిసిపాలిటి నుంచి ముగ్గురు ఫోర్తుక్లాస్ ఎంప్లాయీస్‌ను తీసివేశారు. ఫోర్తుక్లాస్ ఎంప్లాయీస్ వలన దేశానికి ఏం నష్టం వస్తుందో నాకు తెలియదు. అక్కడ వారికి ఎంత అన్యాయం జరిగిందో. ఎంత ఘోరం జరిగిందో చెప్పడానికి వీలేదు. నేనా పర్టిక్యులర్సు కూడా యిస్తాను. ఇది జి.ఓ. యం. యస్. 3251, డేటెడ్ 25-8-75 ప్రకా రంగా, 31-8-75 లోపల ఒక కమిటీని, నేను ఇందాక చెప్పినట్లు, ఫార్మ్ చేయాలి అక్కడ మాకు గుంటూరులో ఒక మహానుభావుడు వుండేవాడు-స్పెషల్ ఆఫీసరు కమిషనర్-నారయ్యగారని, వారు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ మినిష్టరు సుబ్బా రాయుడుగారికి చుట్టం అనే ప్రతీతి కూడా వుంది. అందరికీ తెలిసిన సంగతి. ఆయన ఈ కమిటీని 31-8-75 లోపల ఫారం చేయవలసివుంటే కమిటీని ఫారమ్ చేయకుండానే 8-9-75 న యీ ముగ్గురు ఎంప్లాయీస్ ను తీసివేశాడు. యిది ఎంత ఘోరమో తమరు గమనించండి. కమిటీ ఫారమ్ చేయ్యాలి. ఫారమ్ చెయ్యకుండానే ముగ్గురిని తీసివేశారు. తీసివేస్తే వారు డైరెక్టరు ఆఫ్ మునిసి పల్ ఎడ్మినిస్ట్రేషనుకు అప్పీలు పెట్టుకున్నారు. కమిటీ ఫారమ్ చెయ్యకుండా ఎట్లాతీసివేశారు? అని 15-9-75న యిమిడియెట్ గా టెలిగ్రాఫిక్ మెసేజ్ యిచ్చారు నువ్వు చేసింది చాలా ఘోరం, వెంటనే రికన్సిడరు చేయమని. ఇటు వంటి ఘోరాలు గుంటూరు, ఖమ్మం మునిసిపాలిటీస్‌లో జరిగాయి. ఈతప్పిదం తెలుసుకుని ఖమ్మం కమిషనరు ఇమీడియట్ గా రికన్సిడరు చేశాడు, కాని మా గుంటూరు కమిషనరు మాత్రం అట్లా చెయ్యలేదు, ఎందుకంటే ఆయనకు వెనుక అండవుంది; కన్సిడరు చెయ్యకుండా, దానిని ఇగ్నోరు చేశారు.

వీరు యిట్లా డిస్‌మిసల్ ఎంప్లాయీస్‌గానే కంటిన్యూ అవుతున్నారు. 10-12-75న నామినల్ కమిటి వేసి ఆ కమిటీలో ఈ మూడు కేసులు, నాట్ అదర్ కేసెస్, మళ్ళీ చేసి రెండు ఆర్డర్స్ ఒకసారే యిచ్చారు రీయిన్‌స్టేట్ చేస్తున్నట్లు, తిరిగి తీసివేస్తున్నట్లు, మళ్లీ మూడు నెలల జీతం యిస్తున్నట్లు యిచ్చారు. ఈలోపల నేను ఎల్. ఎ. క్వ నం. 7445 వేశాను. అది అసెంబ్లీ 30-3-76 న ఆన్సరు వచ్చినది. గౌరవనీయులైన మునిసిపల్ శాఖామాత్యులు సుబ్బారాయుడుగారు సమాధానము చెబుతూ అప్పటికి రూల్సు ఫ్రేమ్ కాలేదు, ఆయనకు తెలియక చేశాడు అని చెప్పారు. అబద్ధాలు ఆడడంలో మన మంత్రుల ప్రజ్ఞ ఎట్లా ఉన్నదో ఎగ్జాంపుల్ చెవుతున్నాను 4-9-75 న రూల్సు ఫ్రేమ్ అయినాయి. జి. ఓ. ఎమ్. ఎస్, నం. 198 లో రూల్సు ఫ్రేమ్ చేశారు 30-3-76 నాడు. దాదాపు 0 నెలల తరువాత సమాధానం చెవుతూ మంత్రిగారు అప్పటికి రూల్సు ఫ్రేమ్ కాలేదు, అందువల్ల రూల్సుకు భిన్నంగా తీసివేశారు అని సమాధానము చెపుతున్నారు. ఎంత నిజం చెపుతున్నారో మీరు ఆలోచించండి, అప్పుడు చీఫ్ మినిస్టరు గారు యింటర్‌ఫియర్ అయి పొరపాటునచేసి ఉంటాడు నేను చూస్తాను అన్నారు. ఏమిచేశారో తెలియదు. ఎవరికయినాగాని యిప్పటికి దాదాపుగా 20, 25 పెటి షన్సు పెట్టుకొని ఉన్నారు. ఇంతవరకు న్యాయము జరగలేదు. 8-4-76 న ఈ నాలుగవ తరగతి ఎంప్లాయీ రంగయ్య అనే ఆయన మొరపెట్టుకొన్నారు. యాక్చువల్‌గా యిట్లా జరుగుతున్నది, కమీషనరుగారు మాకు న్యాయము చేయ డము లేదు. మినిస్టరుగారి దగ్గరకు వెడతామంటే మినిస్టరుగారు ఆయనకు బంధువు. మొర ఆలకించడం లేదు, మీరు స్వయంగా చూస్తే తప్ప న్యాయం ఒరగదు అని ఒక రిప్రజంటేషను 8-4-76 న చీఫ్ మినిస్టరుగారికి పెట్టుకొన్నారు. చీఫ్ మినిస్టరుగారు నేను చూస్తాను అన్నారు. ఏమిచేశారో తెలియదు. చీఫ్ మినిస్టరుగారు అన్నారుగాని సాధ్యంకాదు. అది చీఫ్ మినిస్టరుగారి లోపము అని నేను అనడంలేదు, యిండివిడ్యుయల్ కేసెస్ చీఫ్ మినిస్టరుగారు చూడడము కష్టం. ఇటువంటిది జరగకుండా చూడాలి. సిస్టమ్‌లో మార్పు తీసుకురావాలి తప్ప యిండివిడ్యుయల్‌గా చూస్తాను అనడం మంచిదికాదు. చేయడము కూడా సాధ్యంకాదు, ఈ కేసు స్పెసిఫిక్‌గా చెపుతున్నాను. ఎం వరకు చూశారు? ఏమీ చూడలేకపోయారు. ఇంతవరకు అట్లాగే వున్నది. నేను దీనిమీద అన్యాయము జరుగుతున్నది అని లెటర్ వ్రాస్తే 18-9-76 న రిప్లయి యిచ్చారు. హయ్యరు రెవ్యూ కమిటిలో దీనిని రెవ్యూ చేస్తామని. హయ్యరు రెవ్యూ కమిటి అంటే నాకు అర్థం కాలేదు, నా అండరు స్టాండింగు ప్రకారం; చీఫ్‌మినిస్టరుగారు చెప్పినదాని ప్రకారం ఒక కమిటి వేశారు, ఈ వచ్చిన అప్పీల్స్ అన్నీ కమిటి ద్వారా నాన్‌గెజిటెడు ఆఫీసర్సు అయితే కన్‌సరన్డు మినిస్టరుకు, గెజిటెడు అయితే చీఫ్‌మినిస్టరు దగ్గరకు పోతాయి.అయితే ఈకమిటివారు ఎట్లా చేస్తారంటే ఏ లోయరు కమిటి అయితే తీసివేయమని చెప్పారో వారిదగ్గరకే ఈ అప్పీల్సును వారి రిమార్క్సు కొరకు పంపిస్తారు. ఆ రిమార్క్సు తీసుకొని ఈ అప్పీలును ఈ కమిటి నిర్ణయము చేస్తుంది. ఇది ఎంతవరకు న్యాయమో ఆలోచించండి. ఎవరైతే ప్రిజుడిస్ అయి అన్యాయం చేసి రికమెండుచేశారో వారికే తిరిగి వ పిస్తు 11-50 a.m.

న్నారు రిమార్కుల కోసం. వారి రిమార్కుల మీద ఆధారపడి హయ్యరు కమిటి రెవ్యూ చేస్తుంది. తరువాత కన్‌సరన్డ్ మంత్రి దగ్గరకు పోతుంది. ఈ మినిస్టరు గారి సంగతి యిందాక మనవిచేశాను. ఈ మినిస్టరుగారి దగ్గర న్యాయము జరగదు జరగలేదు.

శ్రీ జె. వెంగళరావు:— ఆ మినిస్టరుతో ఆగదు. చీఫ్ మినిస్టరు దగ్గరకు కూడ వస్తుంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— నాన్ గెజిటెడు ఆఫీసర్సు అయితే కన్‌సరన్డ్ మినిస్టరు దగ్గరకు పోతుంది.

శ్రీ జె. వెంగళరావు:— నాన్ గెజిటెడు ఆఫీసర్సు అయితే కన్‌సరన్డ్ మినిస్టరు చీఫ్ మినిస్టరుకు వస్తుంది. గెజిటెడు అయితే డైరక్టుగా నా దగ్గరకు వస్తుంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం:— అయితే యింకా ఆశ చచ్చిపోలేదన్నమాట. హయ్యరు రెవ్యూ కమిటీలో డిస్పోజు చేస్తామన్నారు. ఇంతవరకు హయ్యరు రెవ్యూ కమిటీలో రెవ్యూ చేయలేదు. ఇదివరకే రిప్రజంటేషను పెట్టుకొన్నారు. సుబ్బారాయుడుగారి దగ్గరకు వస్తే న్యాయం జరగదు అని మొర పెట్టుకొని ఉన్నాము కాబట్టి చీఫ్ మినిస్టరుగారి దగ్గరకు వస్తే న్యాయము చేయడానికి ప్రయత్నము చేయమని కోరుతున్నాను. ఇంతకంటె ఘోరమైన విషయము ఆంధ్రదేశంలో ఎక్కడా జరిగి ఉండదు అని మనవిచేస్తున్నాను. కమిటి ఫారమ్ చేయకుండా తీసివేయడం, రెప్రజంటేషను పెట్టుకొన్నా న్యాయం జరగకపోవడము, ఎవరి మీద అయితే కంప్లయింట్స్ యిస్తున్నారో వారిదగ్గరకే న్యాయం కోసం పోవడం యింతకంటె ఘోరమైన విషయం ఆంధ్రదేశంలో ఎక్కడా జరిగి ఉండదు అని మనవిచేస్తున్నాను. సుబ్బారాయుడు గారి దగ్గర న్యాయము జరుగుతుందనే ఆశలు పోయినాయి. రూల్సు ఫ్రేమ్ అయినప్పటికి 10 నెలలు అయితే ఫ్రేమ్ కాలేదని యింత ఘోరమైన అబద్ధం చెప్పిన మినిస్టర్ గారి దగ్గరకు పోతే న్యాయం జరుగుతుందని చీఫ్ మినిస్టర్ గారు చెప్పరు అనుకుంటాను. నా ప్రకారం చీఫ్ మినిస్టర్ గారి దగ్గర న్యాయం వస్తుంది. ఇది మాత్రం చేయమని మనవి చేస్తున్నాను. ఎందుకు తీసివేస్తున్నారంటే పబ్లిక్ యింటరెస్ట్ అన్నారు. అప్పటికి ఉన్న పరిస్థితులలో పబ్లిక్ యింటరెస్ట్ అంటే కారణాలు తెలియజేయ డానికి వీలులేని పరిస్థితులు అన్నారు. అది ఏమిటో నాకు అర్థం కాలేదు. లంచం తీసుకునే మనిషి అయితే యితను లంచం తీసుకొన్నాడు అని చెబితే అది పబ్లిక్ యింటరెస్ట్‌కు వ్యతిరేకం ఎట్లా అవుతుంది? దేశ సౌభాగ్యానికి వ్యతిరేకం ఎట్లా అవుతుంది? టాప్ సీక్రెట్ అయితే దేశరక్షణకు భంగం కలుగుతుంది. డిసిప్లినరి యాక్షన్ తీసుకొని యిన్‌సబార్డినేట్ గా ఉన్నాడని తీసివేస్తున్నామని చెబితే దేశానికి వచ్చే నష్టం ఏమిటి? పబ్లిక్ యింటరెస్ట్ అనే పదం క్రింద అనేక ఘోర కృత్యాలు జరిగినాయి. ఏదో ఎమర్జెన్సీ పీరియడ్‌లో జరిగిందని కాదు. ఈనాడు నార్మల్సీ వచ్చింది. అదృష్టవశాత్తు దేశంలో ఉన్న ప్రజలంతా ఎమర్జెన్సీ తీసివేశారు.

నార్మల్సీకి వచ్చాము. నార్మల్ ప్రొసీజర్ ఎందుకు ఫాలో కాలేదు. Extraordinary circumstances, extraordinary period is over. ఇప్పుడు నార్మల్ ప్రొసీజర్ ఎందుకు ఫాలో కాకూడదు ? కాన్‌స్టిట్యూషన్ ప్రకారం, రూల్స్ ప్రకారం నేరం చేసినట్లయితే షో కాజ్ నోటీసు యివ్వడం, ఎక్స్‌ప్లనేషన్ తీసుకోవడం ఇదంతా నార్మల్ ప్రొసీజర్ వున్నది. మొన్న చెప్పినప్పుడు నాలుగు వేల మందిని తీసివేశాము. అందులో 1100 మంది అప్పీల్స్ పెట్టుకొన్నారు. 1100 మందిలో 200 మందిని తిరిగి ఉద్యోగంలోకి తీసుకొచ్చామని మనవిచేశారు. చీఫ్ మినిస్టర్ గారికి మనవిచేసేదేమంటే నార్మల్ ప్రొసీజర్ ప్రకారం తతిమ్మా వారికి యివ్వండి. షో కాజ్ నోటీస్ యివ్వండి. వారి రికార్డ్స్ ఉన్నాయి. ఆ రికార్డ్ ప్రకారం తప్పు చేసినది ఉంటే నోటీస్ యివ్వండి. ఎక్స్‌ప్లనేషన్ తీసుకోండి. ఎవరికైతే రికార్డ్స్ ప్రకారం బాడ్ ఉన్నదో వారికి నోటీస్ సర్వ్ చేయండి. అదంతా విచారించడానికి యంపార్షియల్ కమిటి వేయండి. ఆ డిపార్ట్‌మెంట్ పీపుల్‌నే కూర్చోబెట్టకండి. వారికి వ్యక్తిగతంగా కక్షలు, ప్రిజుడిస్ ఉండి న్యాయంచేసే అవకాశం లేదు. నార్మల్ ప్రొసీజర్ తీసుకోండి. కొన్ని జరిగిన ఘోరాలు చెప్పాము. వాటిని యిప్పటికైనా గుర్తించాలని మనవిచేస్తున్నాను. కరప్ట్ పీపుల్‌ను షీల్డ్ చేయడానికి ప్రయత్నం చేయడంలేదు. కరప్ట్ పీపుల్ యింకా వున్నారని చెపుతున్నాను. తీసివేసిన వారిలో డిజానెస్ట్ పీపుల్ వున్నారు. ఆనెస్టు పీపుల్ వున్నారు. డిజానెస్ట్ పీపుల్ ఇంకా చాలమంది వున్నారు. వారిమీద ప్రభుత్వ దృష్టి పోవడం లేదు. తుఫానువచ్చి కొట్టుకుపోయినట్లుగా మంచివాడిని చెడ్డవారిని అందరిని కలిపి నాలుగువేల మందిని తీసివేశారు. అంత తొందర పడాల్సిన అవసరం లేదు. నార్మల్ పీరియడ్‌లోకి వచ్చాము. ఇప్పటికైనా ఎవరినైతే సస్పెక్ట్ చేస్తున్నామో వారందరికి నోటీసులు యివ్వండి. కేస్ ఫిక్స్ చేయండి. కొంతమందిని ప్రభుత్వం కావాలని తీసివేస్తున్నట్లుగా కనపడుతున్నది. 200 మంది పోను యింకా 3,800 మంది తీసివేయబడిన ఉద్యోగస్థులు ఉన్నారు. ఇందులో నెల రెండు నెలలలో రిటైర్ అవుతున్నవారు ఉన్నారు, వారిని తీసివేశారు. ఎంతవరకు న్యాయమో ఆలోచించండి. రెండు నెలలలో రిటైర్ అయిపోతున్న మనిషిని ప్రిమెచూరు రిటైర్‌మెంట్ చేయమని తీసివేస్తే దేశానికి లాభం ఏమిటో నాకు అర్థం కాలేదు. దేశం ఒక్కసారి ఎట్లా సుసంపన్నం అవుతుందో అర్థం కాలేదు. అటువంటి కేసెస్ చాల వున్నాయి. దురదృష్టం రోజులు పోయాయి. నార్మల్ రోజులు వచ్చినాయి. వారు ప్రభుత్వానికి చెప్పుకొని విసిగిపోయి సమ్మె చేస్తున్నారు. సమ్మె ఎప్పుడు చేస్తారు ? నార్మల్ ప్రొసీజరు ప్రకారం అన్నీ అయిపోయిన తరువాత ఇంక న్యాయం జరగదు అని అనుకొన్నప్పుడు సమ్మె చేస్తారు. సమ్మెలు నిరాహారదీక్ష చేయాలంటే ఎవరికి సంతోషకరమైన విషయం కాదు. గుడారాలలో కూర్చుని ఎండకు వానకు ఉండాలంటే యిష్టమైన పని కాదు. మనిషి ఒత్తిడి పెట్టబడి తెగించినప్పుడే అటువంటిది చేయగలుగుతాడు. అటువంటి పరిస్థితి మనం తీసుకొని వచ్చాము. వారందరు కలిసి సమ్మె చేశారు. శేషయ్య అనే ఆయన నిరసన వ్రతం చేశారు. అయన పరిస్థితి దాదాపు ప్రమాదస్థితికి వచ్చేటప్పటికి మన

నాయకులు చీఫ్ మినిస్టరుగారి దగ్గరకు వెడితే వారి విషయం పరిశీలన చేస్తాను అని దయతో హామీ యిచ్చిన తరువాత వారు ఆయనతో చెపితే ఆయన విరమణ ఈ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చింది, ఈ అవకాశం అందరికీ రాలేదు, అందరూ అప్పీల్ చేసుకుంటే న్యాయం చేస్తామని ముఖ్య మంత్రి గారు సభలో అన్నారు. హామీ ఇవ్వడం కాదు, అప్పీల్సు కాదు. ఆరకంగా జరుగదని తెలిపోయింది. నార్మల్ ప్రొసీజరు ప్రకారం వారికి న్యాయం జరిగేట్లు చూడాలని ముఖ్య మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

12-00 noon

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, ఎమెర్జెన్సీ కాలంలో ప్రభుత్వం ఏక ఉమ్మడిగా ఉద్యోగులను బలవంతంగా రిటైర్ చేసినప్పుడు నేను గట్టిగానే ప్రశ్నించినాను. అది న్యాయం కాదు. ఏ మనిషి మీదనైనా చర్య తీసుకునేటప్పుడు ప్రజా స్వామికంలో ఆ మనిషి చేసిన తప్పిదం ఏమిటో ఆ మనిషికి తెలియచేయాలి. ఆ మనిషికి చెప్పుకోడానికి సంపూర్ణమైన అవకాశాలు ఇవ్వాలి. తదుపరి విచారణ కర్త నిష్పక్షపాతంగా ఉండే మనిషి కావాలి, విచారణ చేయాలి. తీర్పు ఇవ్వాలి. ఇవి శిక్షలు కావు. సమాజంలో ఒక మనిషి తప్పిదం చేసాడంటే ఆ తప్పిదం చేయకుండా ఉండడానికి సమాజం చూడాలి. కొంతమందిమి పవిత్రులుగా పుట్టాము, ఇతరులు అపవిత్రులుగా పుట్టారు అని వారిని వీరిపై దండయాత్రకు పంపడం కానేకాదు, అది పూర్వ కాలం రోజుల్లో. ఈ విధంగా చేయకూడదు, ఘోరమని హెచ్చరించాను. ఆ రోజులలో అరణ్య రోదనంకదా ఆ అరణ్య రోదనం చేసాం. కాలం మారింది. ఇవి నియంతృత్వపు రోజులు కావని రాజకీయ నాయకులు కూడా గుర్తించాలి. ఏమనిషి కూడా సర్వజ్ఞుడు కాదు, సర్వాధికారాలు పొందేవాడు కాదు. ప్రజాస్వామిక యుగంలో ప్రజల నుండి ఉద్భవించిన అధికారాన్ని వారి మంచికి అమలుచేయడానికి పూనుకోవాలి. ప్రజల పుణ్యమా అంటూ రాజకీయ నాయకులకు కూడా కొంత గుణ పాఠంగా దేశంలో మార్పు వచ్చింది. నా బాధ ఆ గుణపాఠం ఎంతవరకు నేర్చుకున్నామని. వ్యాపారం మామూలుగానే ఉంది, ఇంగ్లీషులో చెప్పినట్లు బిజినెస్ యాజ్ యూజువల్. మనం ప్రజా ప్రతినిధులం, మామూలు మనుష్యులం కాదు. బ్రహ్మాండమైన బాధ్యత కలవారం. ఈ ప్రభుత్వం అనాధ ప్రభుత్వమైపోయిందని విచారిస్తున్నారు. నాయకుడు లేనే లేడు. తనంతట తానే నాయకత్వం వహించే ప్రభుత్వంగా ఉంది. అనుభవం ఉన్న వారు, పెద్ద ఉద్యోగులు చెప్పేది త్రోసివేస్తే ఏమి చిక్కు వస్తుందో అనుకోవద్దని చెబుతున్నాను. మీ ఆలోచనా శక్తిని జడ్జిమెంటును సక్రమంగా వినియోగించాలని కోరుతున్నాను. సర్వప్రథమంగా ప్రభుత్వంపై ఉన్న బాధ్యత తమపై ఆధారపడిన సిబ్బందిని కాపాడవలసిన ధర్మం ఉందని మరచిపోవద్దని మనవిచేస్తున్నాను. సిబ్బందిని నేరస్థులుగాను దొంగలుగాను పనికిమాలిన వారిక్రింద వ్యవహరిస్తే ప్రథమంగా ఇంటిలోనే దోషం సంప్రాప్తించినట్లు అవుతుంది: పూర్తిగా సిబ్బందిపైనే ఆధారపడి విలాసులుగా ఉండాలని కూడా నేను కోరను. మొట్ట మొదటగా ప్రజాస్వామికంలో అవ

సిబ్బందిని తనతో సమానంగా చూడాలి. ప్రజల స్వయం నిర్ణయాధికారంపై అధికారంలోనికి వచ్చినవారెవ్వరూ జీవితాంతంవరకు ముసలి వాళ్ళం అయేవరకు అధికారంలో ఉంటామని కాదు. సర్వీసులో ఉన్నవారి సర్వీసు రక్షణ చేయవలసిన ప్రధాన బాధ్యత రాజకీయ నాయకత్వంమీద ఉందని మరచిపోవద్దని అధికారంలోవున్న వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. బ్రిటీషువారు ఎవరిని జైలులో పెట్టారో ఎవరిని హింసించారో ఎవరిని దొంగల క్రింద జమ కట్టారో వారే అధికారంలోనికి వచ్చారు. ఇప్పుడు ఎవరు అధికారంలోనికి వచ్చారు? ఎవరిని ఇందిరాగాంధీ నియంతృత్వ పరిపాలనలో దొంగల క్రింద అరాచక వాదుల క్రింద లెక్కలేసి జైలులో పెట్టిందో వారే అధికారంలోనికి వచ్చారు. ఇది ప్రజలు అమాయకమయిన ప్రజలు ఇచ్చిన తీర్పు. ఎవరిని అరాచాక వాదులు. పరిపాలనకు తగరని అన్నారో వారే పరిపాలనకు తగువారని తీర్పు ఇచ్చారు. ఈ పాఠం మనం నేర్చుకోకపోతే ఏమి నేర్చు కొంటాం? ఎవరినయితే తగరు, ప్రతిపక్షం వారు చెప్పిన మాటలు వింటారని ఉద్యోగాలనుండి తీసివేస్తారో ఈ నాడు అధికారు. నాలుగువేలలో మందిని తీసివేశారు. వారు చేసిన నేరమేమిటో వారికి తెలియ జేశామా? నేను ఎప్పటినుంచో గోల పెడుతున్నాను. తెలియ చేస్తాం అన్నారు న్యాయమయిన పంథాలో విచారణ చేస్తారా? విచారణ చేసాం అని చెబుతున్నారు. ఎవరు విచారణ చేసారు? ముగ్గురు అధిపతులను పెట్టారు వారే అన్నీ చేస్తె మనమెందుకు? వారే ఈ పరిపాలన కూడా సాగించలేరా? ప్రజా ప్రతినిధులమైన మనం చేయవలసింది ఏమిటి? చేసిన తప్పిదాన్ని దిద్దుకోవాలి. చేసిన తప్పిదం ఆలస్య చేయకుండా దిద్దుకోడం రాజకీయ విజ్ఞత కలవారి ప్రధాన లక్షణం. ముగ్గురో నలుగురో కూర్చుని చేసారనడం ఎమెర్జెన్సీ కాలంలో వర్తిస్తుంది తప్ప ఈ నాడు వర్తించేది కాదు. ఎమెర్జెన్సీ కాలం ఎటువంటిదో మనకు తెలుసును కదా. ఈనాడు ప్రభుత్వంలో ఉన్న వారు ఆ నాడు ప్రతిపక్షాలను జైళ్లలో చంపడానికి తీర్మానం చేశారని అంటే ఈ నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ వారు అభ్యంతర పెడుతున్నారు కదా. అనేక మయిన పనులు జరిగిన కాలం అది. ఇప్పుడు అవలంభిస్తున్న నీతి ఏమిటి? సర్వీసులో వున్నటువంటి యినెఫిషియంట్. యింటిగ్రెటి లేనివారిని పూర్తిగా తీసివేయడం జరిగిందా? ఇప్పుడు ఎందుకు చేయడంలేదు? అది సరైన పద్ధతి కాదు కాబట్టి చేయడంలేదు, ముఖ్యమంత్రి గారు మొండి పట్టు పట్టవద్దు, కాలం మారింది, చర్యలు తీసుకునేప్పుడు అతిత్వరగా తీసుకోవాలని చెబుతున్నాను. మీరు చెప్పడం అధికారులు చర్చించవచ్చును, చర్చిస్తున్నారు, కాని, వారు వద్దు అంటారు, దానివల్ల కొత్త రకాల పరిణామాలు వస్తాయని చెబుతారు, ముఖ్యమంత్రిగారు చేయవలసి వుంటుంది, కేబినెట్ చేయవలసి వుంటుంది, అది మంచి జడ్జిమెంటు అవుతుంది. ప్రతిపక్షములో వుండి పాయింటు గెలవడానికి చెప్పడం కాదు, జైళ్ళలో వున్న కొంత మందిని విడుదల చేశారు. అందరిని విడుదల చేయమని చెబుతున్నాం. అది రాజకీయ ధోరణితో వచ్చింది. యిది రాజకీయ ధోరణితో వచ్చిందే, సర్వీసెస్ యొక్క నీతినియమాలకు సంబంధించినది కాదని విశ్వసిస్తున్నాను, రాజకీయ కారణం క్రింద వచ్చినటువంటి 12-10 p.m.

అమాయకులు, ఏ పాపం ఎరగని కుటుంబాలు పోషించడానికి సర్వీస్‌లో చేరినవారు వున్నారు. యీ విషయాలను వెంటనే సరిదిద్దుకోవాలని కోరుతున్నాను. నాలుగు వేల మందిలో వంద, రెండు వందల మందిని పెట్టుకున్నామంటున్నారు, సంతోషమే, కెమికల్ బేలన్స్ ద్వారా చూశారా? అనేక పొలిటికల్ కారణాలు వుంటాయి. నాలుగు కేసులు వచ్చినవి, ముఖ్యమంత్రిగారికి రిప్రెజెంటు వేయదలచుకోలేదని వూరుకున్నాను, అప్లికేషన్సు పెట్టుకోమన్నారు, ఆ వంద మందికి కూడా పార్టీల నుండి, నాయకుల నుండి అనేకమంది నుండి వత్తిడులు వచ్చి వుంటాయి, ఆ పద్ధతిలో కొంత మందిని పెట్టుకొని వుండవచ్చును. నేను కోరేది చిన్న విషయం, తక్షణమే ఆర్డర్సు యిష్యూ చేయాలని కోరుతున్నాను. 4 వేల మందిలో కొంతమంది రిటైరు అయ్యేవారు వుండవచ్చును, అందుకని తక్షణమే ఆర్డర్సు యివ్వండి, మిమ్మల్ని ఏమి క్వశ్చన్ చేసేవారు లేనేలేరు. ప్రభుత్వానికి చక్కటి పేరు వస్తుంది, భారతదేశం మొత్తం మీద నూతన వాతావరణం వుంది ఏ ఒక్క మనిషికి అన్యాయం చేయకుండా ప్రజా నాయకుల జడ్జిమెంటు సునిశితంగా నిష్కల్మషంగా వుండాలి, అందుకని 4 వేల మందిని వెంటనే రీయిన్‌స్టేట్ చేయడానికి ఆర్డర్సు యిష్యూ చేయాలని కోరుతున్నాను. ప్రశ్నించవచ్చు, తప్పు చేసిన వారి గురించి కూడ వూరుకోవాలా? అని. నియమాలు వున్నాయి, దేశములో హాని చేసినవారిని ఆస్తులు అపహరించిన వారిని శిక్షించాలనేది యిప్పుడే కాదు ఎప్పటినుండియో వుంది, అయితే యిది కక్షతో జరిగినటువంటి వ్యవహారం, తప్పు చేసినవారిని ఏ పద్ధతిలో విచారణ చేయాలో అలాగే చేయండి, రాజకీయాలలో నేను అధికారములో వుంటే ప్రతిపక్షంలో వున్నవారిని జైలులో పెట్టవచ్చుననుకున్నా. వారి పిల్లలను హింసించడానికి లేదుగదా. కాంగ్రెస్ వాడు, బ్రిటీష్ వాడు నన్ను హింసించినా నా భార్యా పిల్లలను హింసించ లేదుకదా, ఉద్యోగి తనకు దొరికినదానిలో సేవ చేస్తామని దాని ద్వారా కుటుంబం పోషించుకుంటానని వస్తాడు. అందుకని వినయపూర్వకంగా అపీలు చేస్తున్నాను, 4 వేల మందికి ముఖ్యమంత్రిగారు తక్షణమే ఆర్డర్సు వేయాలని కోరుతున్నాను. ఇది చాలా సింపుల్ విషయం. ఎవరు ప్రశ్నించలేరు, భారతదేశము మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ చొరవతో చేసిందనే పేరు వస్తుంది. ఆ విధంగా చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Smt. N. Vijaya Laxmi in the Chair)

Sri Ch. Parasurama Naidu:—Madam Chairman, while I did not indulge on the whole sale condemnation of all that has been done by the innovation of the provisions of emergency, I will deal one after another. In the next context, what all we have done in the emergency, I now plead that there is good ease for reconsideration.

Every time, when I appraised what it is the common case, unanimous case and the universal case of the affected employees, the Congress Members and the opposition Members have unanimously accepted for the reconsideration. Emergency should not have been

imposed. There is some contraversy There are different opinions about the 42 nd amendment. There was some support from the Leaders of opposition in the Lok Sabha with regard to the 42nd amendmets. So the Emergency had been accepted for certain purpose which otherwise could have continued as a p.rmanent one for a certain time. The cases of those employees who have suffered during the emergency need reconsideration both on the ground of humanity and also on principles of equality' good conscious and justice. In the civilised society, Rule of Law is the bas's and that Rule of Law has been removed durinng the emergency period and in the absence of that Rule, retrenchment has taken place. Now the emergency has gone. Every legal and political authority has come to the conclusion that the provisions of emergency were wrong. It was done in some individual interest and not in the interest of the country. I do not like to make any personal allegation against anybody. 40% of the retrenchments were made illegally, during emergency.

I have come accross a number of officers who had a strong feeling that great injustice was done to them. I do not see any deleberate injustice has been done but on mere allegations they were removed from service and mere allegations are no ground for removafromi service, under normal circumstances If you take in to consideration mere allegations I can say that most of the Members .cannot sit in the Treasury Benches. Many of the people though on whom several allegations are there, occupy responsible positions. Every day we are levelling allegations on some one or other; enquiries had been made before, no man had been punished and no man had been brought to book except after an enquiry. It is the principle of natural law and Justice, equity and good conscious. Even the laws of emergency are subject to the principle verdict of the Supreme Court. No man can be deprived of his life. That is the injunction ofthe principle of natural Justice. Whether there is emergency or no emergency,the inherent light tolive, cannot be taken away. On this principle on behalf of the unfortunate men 12-20 p.m. against whom allegations were levelled I request that all these cases be reconsidered. I know there are men who have been condemed by the Court yet they occupied high positions of responsibility, I do not like to go into the names of those persons. It is their fortune it is their good fortune favoured by authorites. So make out a case in favour of those persons who have been condemned by the authorities who had exercised their discretion under the emergency provisions and finally prematurely retired them, I do not blame anybody. But I am very particuar in the cases of those persons who served the Governments and whose children are now not in a position to

prosecute their studies in view of their economic position. In those cases you show mercy and no human being shall sufferlike this. I know Hon'ble Chief Minister shall certainly examine. he will show his generosity and come forward in aid of the people towhominjustice has been done. There are cases where mercy was shown. There is a gentleman against whom discussion took place in this August House, that Rs. 40,000/- were given to him and now he is occupying one of the highest positions in the State. I request the Chief Minister to exercise his good discretion in favour of them and they maybegiven an opportunity to defend their cases L.D.Cs, U.D.Cs., Peons etc. were removed from service. After all the Chief Minister may not know whether certain persons were correctly removed or otherwise So much discretion had been given to the Officers at the lower level for this purpose. Now, there is need to give them an opportunity to defend their cases. With these few words, I resume.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, యీ సమస్యపైన గౌరవ సభ్యులు అనేక సూచనలు చేశారు. ప్రధానముగా నేను కూడ యిదివరకు ఈ సమస్యపైన నా అభిప్రాయాన్ని మా పార్టీ అభిప్రాయాన్ని తెలియచేశాను. పరిపాలనా సౌలభ్యముకోసము యీ చర్యలు తీసుకున్నట్లు చెబుతున్నారు. పరిపాలనలో వున్న అసమర్ధతను, లంచగొండితనాన్ని తొలగించి నిజాయితీ కలిగిన ప్రభుత్వాన్ని ప్రజల కష్టనిష్టురాలను తీర్చి వాటిని తొలగించగలిగిన యంత్రాంగాన్ని నిర్మించే దృష్టితో ఈ చర్యలు తీసుకున్నారు అంటే నమ్మడానికి అవకాశాలు ఏ మాత్రమూ లేవు. ఇటువంటి చర్యలు తీసుకొనలేదని మంత్రిగారు అన్నారు. ఎమర్జెన్సీలో యీ చర్యలు ఎందుకు తీసుకున్నారనేది దూరముగా వెళ్ళి వెతకవలసిన అవసరము లేదు. ఎమర్జెన్సీని రాజకీయ దృష్టితో తీసుకువచ్చారు తప్ప పరిపాలనా నిర్వాహణలో భాగంగా తీసుకువచ్చింది కాదు పరిపాలనారీత్యా అవసరమైన చర్యగా ఎమర్జెన్సీ రాలేదు. పాలకవర్గము ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని నెట్టుకొనడానికి. రాజకీయ దృష్టితో తమ పరిపాలనను సుస్థిరపరచుకొనడానికి తీసుకువచ్చారు. అందుకొరకు ఎమర్జెన్సీ రాజకీయ చర్యగా తీసుకురాబడింది. దానిలో చేయబడిన నిర్బంధ పదవీ విరమణలు ఆ దృష్టితో పరిశీలించవలసి వుంటుంది. తమ మాట విననివారిని, తమ చెప్పుచేతలలో కీలుబొమ్మలుగా వుండడానికి యిష్టపడనివారిని, రాజకీయ భేదాభిప్రాయాలు కలవారిని, వ్యక్తిగతముగా నిజాయితీ కలవారిని ప్రభుత్వము అనుకొన్న ఆటలుసాగవనే ఉద్దేశ్యముతో తీసివేస్తూ నిర్ణీత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. లంచగొండులు, దుర్మార్గులు వుండవచ్చు వారిని తొలగించే విషయములో. వారిపైన కఠినమైన చర్య తీసుకొనే విషయములో మేము ముందు వుంటాము. అటువంటి చర్యలను సంపూర్ణంగా బలపరుస్తాము. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి ఇంతకుముందే స్పష్టము చేశాను. వారందరికి ఉద్యోగాలు యిప్పించండి. విడివిడిగా వారి కేసులను విచారించండి.

లంచగొండులు, అసమర్థులు, అవినీతిపరులు, అక్రమాలకు పాల్పడ్డవారు వున్నట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. వాస్తవంగా చూస్తే పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసినట్లుగా చిన్న ఉద్యోగస్తులపై ఈ కంపల్సరీ రిటైర్‌మెంట్ ఆయుధం ప్రయోగించబడింది. ఈ పరిపాలనను శుద్ధిపరచడానికి తీసుకున్న చర్య కాదు ఇది. ఎమర్జన్సీలో. వారు సాగించిన దుష్కృత్యాలు ప్రజల దృష్టిలో పడకుండా మళ్ళించడానికి వేసిన ఎత్తుగడ అది. అవినీతిపరుల మీదా దుర్మార్గుల మీదా చర్య తీసుకోని ఉదాహరణలు అనేకం మనముందు వున్నాయి. అధికారులకు వ్యతిరేకంగా నిర్దుష్టమైన ఆరోపణలు ఫిర్యాదులు చేస్తే వాటిని విచారించి పరిష్కరించే దిక్కులేకుండా పోయింది. ఎమర్జన్సీ కాలంలో నా నియోజకవర్గంలో జరిగిన సంఘటన ఒకటి చెబుతాను. అక్కడ సర్కిల్ ఇన్స్పెక్టరు మాధవరావు అనే ఆయన వున్నారు. ఆయనపై ఎన్నో వ్యతిరేక ఫిర్యాదులు వచ్చాయి. నిర్బంధముగా ఉద్యోగ విరమణ చేసే లిస్టులో ఆయన పేరు వచ్చింది. ఒక అమాయకుడైన ముసలివాడు చనిపోతే బడా నక్సలైట్ ఎన్‌కౌంటరులో చనిపోయాడని ఆ సర్కిల్ చెప్పేసరికి ఆయన ఎఫిషియంట్ ఆఫీసరు అయినాడు. ఉద్యోగ విరమణ చేయించలేదు. రామనరస్తయ్యను చంపిన దానిలో ప్రముఖ పాత్ర వహించాడని ఆయనకు సి. ఐ. నుండి డి ఎస్.పి. ప్రమోషనుకు ప్రపోజల్సు వెళ్ళాయి. ఇంతలో ఎమర్జన్సీ పోయి మేమందరము బయటికి వచ్చి ఆయన వ్యవహారమంతా బట్టబయలు చేశాక ఆయన ప్రమోషను ఆగిపోయింది. దుర్మార్గులను శిక్షించండి. ఏమీ తెలియని అమాయకులను శిక్షించకండి. ఎమర్జన్సీ కాలంలో నిర్బంధంగా ఉద్యోగ విరమణ చేయించిన వారందరనూ బేషరతుగా తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోండి. విడివిడిగా విచారణ జరిపి తప్పు చేసిన వారిని శిక్షించండి. కనుక ఉద్యోగాలనుండి తీసివేసినవారందరనూ తిరిగి ఉద్యోగాలలోనికి తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. రామశర్మ :—అధ్యక్షా, అసమర్థులు, అవినీతిపరులు అని చెప్పి నాలుగువేలపై చిలుకు ఉద్యోగులను మన రాష్ట్రంలో ఉద్యోగాల నుండి తొలగించడం జరిగింది. కాని వారిలో ఐ.ఎ.ఎస్., ఐ.సి.ఎస్., గెజిటెడ్ ఉద్యోగులు తక్కువ సంఖ్యలో తొలగించబడ్డారు. నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, పోలీసు కానిస్టేబుల్స్ ఎక్కువ సంఖ్యలో తొలగించబడ్డారు. అవినీతిపరులను, లంచగొండులను దయాదాక్షిణ్యాలు లేక శిక్షించండి. మేము కాదనము. కాని మందగా అందరనూ, మంచివారిని, అమాయకులను తొలగించడం మంచిది కాదు. ఎంతోమంది ఐ.ఎ.ఎస్., ఐ.సి.ఎస్., గెజిటెడ్ ఆఫీసర్స్‌కు సంబంధించిన అవినీతికర పనుల గురించి, లంచగొండితనాన్ని గురించి ఇదే సభలో ఎన్నో ప్రశ్నలు వచ్చాయి. సి.బి.ఐ.కి పంపిన కేసులు వున్నాయి, అటువంటి వారిని కనీసం 5 వర్సంటు అయినా తొలగించారా అని అడుగుతున్నాను. లంచగొండులయితే చట్టరీత్యా చర్యలు తీసుకోండి. ట్రిబ్యునల్ వేశాము, వారికి అప్లయి చేసుకుంటే పరిశీలిస్తారని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

కాని ఇవన్నీ ట్రిబ్యునల్ పరిమితిలో వుంచకుండా మూకుమ్మడిగా జరిగినవి కాబట్టి పునఃపరిశీలన చేసి అమాయకులైన వారిని, నిర్భంధంగా విరమణ చేయించిన వారిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకొనే ఏర్పాటు చేయండి. ఎవరిపై కేసులు వుంటాయో వారిపై విచారణ జరపండి. కనుక తప్పు చేయని వారందరకూ శిక్ష విధించడం న్యాయం కాదు కనుక నిర్భంధంగా ఉద్యోగం నుండి తొలగింప బడిన వారిని ఉద్యోగాలలోనికి తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

Sri Syed Hasan:(Charminar):—Sir, it is an established fact that the survival or existance of democracy and a healthy democracy depends on services. Those who are very much interested in the welfare of the State or the country never interfere with the services. They encourage services or they take action only against those who are found guity of corrupt practices. But we find, Sir, that this practice is not being followed. Favouritism is shown to persons fall from grace, thouh they may be very good presons they are victimised Certain persons who are corrupt, bad for the commnnity, bad for the administration, are encouraged. This is the problem which made us represent in the House. For a healthy democracy, it is but essential that there should be minimum interference or no interference in the administration there should be a guarantee for services that if there is any injustice it would be corrected and the employees would be given a fair chance to represent their matters. Specially, since the incepion of the presnt Government in the State, we find it is lacking. The result is obvious: confusion and chaos. Those who are favourites are well looked after, and those who fall from grace are left in frustration. This sort of favouritsm shown to inefficient people and uncivilised and in human treatment with honest employees affects the competence of the administration.

I will now establish my statement by quoting instances. As we all know, the Emergency powers were invoked invariably in all cases not in the public intrest but for personal reasons. I will give an example of one I. A. S. Officer, Mr. S. K. Sinha. He was removed from service. The reason behind his removal was very obvious. I told this time and sgain, and I will repeat it once again because this is the appropriate moment for me to tell. The said Revenue Board Member Mr. Sinha was asked, in the wake of the Urban Ceiling Act coming up, that a valuable land which exists near Sanjiva Reddy Nagar between Mental Hospital and T.B. Hospital (earlier it belonged to late Fakrul Mulk; the present owner of it is the wife of the Cheif Minister) be transferred in fictitious names, so that the effect of that Act may not fall on the real owner. He agreed to it but while agreeing of he said: 'I will do it, Sir, but I want link documents because without them, it will not be possible for me'. Messages were sent, he was threatened but he was....

Mr. Speaker :—Please speak on general questions.

Sri Syed Hasan :—Being the most efficien t and capable officer struck to the earlier condition was victimised and finally was removed for personal vendetta.

One Joint Director of Industries was removed from service—weeded out. The charges against him were that he drinks too much. One of the members of the weeding out committee asked whether the work was affected by his excess drinking. The reply from the Head of the Department was 'No.' He again asked whether his honesty is doubtful on account of his drinking and whether he has accepted drinks. They said: 'No, he is extremely honest.' Again the officer who was sitting in the committee asked whether he was warned for this that he should in future be careful, that he should not drink in public, They said: 'No, we have not warned him.' They said there are very few persons who do not drink why merely of this point he should be sacked, specially even warning was not given. With-In a week one more committee reviewed the case. In that committee that partieular officer who took all these objections was not present. The result was that this Officer, who was exceptionally efficient and honest officer, was weeded out.

Next is the case of Karra Mohan Rao......

Mr. Speaker:—Let us not go into individual cases.

Sri Syed Hasan :—I am giving cases of personal vendetta.. 12-40 p.m.

This man was weeded out. He went to America and found some better job in America. The American Government has written to the Centre: "We never knew that India had such exceptionally talented persons., In turn, the Government of India has written to our State. While going through the back papers, it was found that his name was included in the list of weeded out persons. Thus it becomes obvious that these persons were not removed from service in the name of efficiency, to have better efficiency in administration or to run government on better lines or that it would help the development purpose. No. It was only personal vendetta. This Karra Mohan Rao was removed because he had given an Award which was detrimental to the interest of the Government. But how dont the Award given by tha Chief Engineer, Public Health at the instance of the Municipal Administration and the result was Rs. 3 to 4 lakhs excess amount paid to different contractors; and the said Chief Engeneer is still continuing in the Government.

Another instance. Tomorrow that matter will be coming up in the house as short notice Question. In Begum Bazaar, One Hotel Rajadhani was constructed. They had usurped Public road and constructed 12 show rooms on that and three star hotel has come up on the municipal land. May I ask whether the Special Officer or other concerned officers are blind to this fact? How did they allow this constauction? This shows that they are corrupt, inefficient and not capable to remain in service, but still they are contiuuing. This proves that if the Governments wants to favour persons, they favour them inspite of corruption. If the Government wants to take a vindicalive view, even those who are honest, capable, efficient, and good for the welfare of the state, are removed.

The attitude and the approach of the Government are favouritism, nepotism, castism. These considerations would be hampering the progress of the State and therefore they should not come in the way of services. Most of the persons who were removed or weeded out were Muslims, persons with small emoluments like pears, clerks, U. D. Cs, and at the most office superintendents, or managers. Most of the persons, in authority, who can do or undo tnings in a big way are being continued inspite of their corruption. Whenever the point about Dr. Siva Reddy comes, the Chief Minister defends him saying that he is working on honorary basis. But what about the perquisites or favours or concessions that he enjoys through the hospital.

I have given so many instances. One Valuation Officer of the Municipal Corporation was caught red-handed by the A.C.B.

Mr. Speaker:—No details now. Talk on the general porblem.

Sri Syed Hasan:—In this context, we have to show how favouritism was shown and encouraged.

Mr. Sepaker:—But individual instances are not necessary.

Sri Syed Hasan:—They said that persons were removed in public interest. Is it proper if the removal was in public interest the equity and justice demand that a fair chance should be given to him after framing charges which would enable them to reply and show their side of the picture. Then they can take a decision. You know before Emrgency in several cases when this provision was not followed, the High Court had struck down so may cases. I do not know at this particular moment want to speaker express my views on the against the C. M. But this is definit that corrption and certain others charges are levelled against the Chief Minister. It was easy for the Centre or the president to dismiss him or his Government. But they did not do it. They thought it very much fit that equity and

justice demand that he should be given a chance to represent his case and to depend against the charges which have been levelled against him. When the person who is occupying the highest position in the State is given this chance, how about police constables, peons, and clerks? what is the justification in removing them with a stroke of pen. You have a right and you used that right and persons were dismissed. Most of them, as you know are from Muslim community. It cannot be denied. Whatever be the figure, if 100 are the persons weeded out, not less than 80 are Muslims. I would recall this fact to your memory that even in those days when they used to call Muslim Government or Nizam Government, the main occupation of Muslims was service. 99% were in service and all the other avocations were left to other communities. After police action so many were removed. Whatever left, if you compare their percentage of population and the percentage that were removd, there is a vast difference. Recruitment and in is not that pecentage as they were removed was never maintained it was done on one pretext or the other. Our Constitution gives guarantee of equality for all. But here we find discrimination on the basis of caste. You also know, Sir these employees have a limited income and according to that they plan their budget. An employees calculates thus supposing my income is Rs.100 per month; I will be spending so much on children, on their maintinance and education so much on clothes etc. That way they adjust their livelihood. Even while in service, it is difficult for them to make both ends meet. And all of a sudden, if these persons are removed from service when they were not prepared for it, what would be their fate. It is pertinent point. On humanitarian basis, it should be looked into, if not otherwise. 12.50 p.m.

Silimarly we would peep into Osmania University affairs. The reply would come that it is autonomous therefore Government is helpless but inview of this glaring and 70% of theirin come is through public exchequere; we have a right to inerfere in their activities Specially when it involues many, the university had adopted. the G. O. in this connection passed by the States Ministry of Finance and Planning about weeding out process and all that. When they had done that, is it not the duty of the Government, specially when the Chief Minister has appointed Review Committees, for the State employees, to ask them to appoint such committees to review the cases? Time and again, I had said that these lecturers, readers and professors, could not be corrupt at any stretch of imagination. Most of the teachers were teaching persons now in authority or holding important position such as Mr. Prabhakar Reddy, ex-Minister several Government officials were also students of Osmania Univer-

sity. Many professors who were weeded out were teaching them. At this stage, is it proper to blacken their faces and ask them to get out, They must have been corrupt according to you. Why don't you appoint a committee and insist that their case also be reviewed as the Government of India had done with regard to the charges against you. Is it because the Vice Chancellor of the University has threatened that over and above his judgemennt there should be no person to review? Has that threat been accepted? If so, this government and its head seees to be covered. This is improper and incorrect. Justice and equity demand that all those persons who depended on your mercy and spent day and night for the welfare of the State should not be deprived like this. You never allow don't feel that you would be feeling small if the orders of reinstatement are issued. Any way they are your dependents. They look up to you. If the 42nd Amendment of the Constitution is nullified by the Supreme Court, you and I will go, but these employees will remain. So, they will be greatful to your benevolence if they are reinstated.

Issue show cause notice to them and let them explain the charges. Then you will find that their removal from service was not advisable or justified in the interests of the State. But just with a stroke of pen, if these pepole are removed, it is unimaginable. and as such most unfortunate. It is desirable in the changed circumstances of the country, that the Chief Minister should take a lenient view. He should think that those days of Emergency had gone. In a very few days we have to go back to the people again. We can not remain here always. But those people would remain in service. They are frustrased. So, for all purposes, it is advisable that they should be reinstated. If there are bad cases, action may be taken against them and they may be removed as per laws.

1-00 p. m. (శ్రీ) కె. రంగదాసు :— అధ్యక్షా, ఈ ప్రిమెట్యూర్ రిటైరుమెంటును గురించి గౌరవ సభ్యులు అనేకమంది అనేక విషయాలు చెప్పారు. వాటిని ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధగా వింటున్నందుకు చాలా థాంక్స్, అందరూ కాకపోయినా కొందరు నిరపరాధులు కూడా ఇందులో శిక్షింపబడ్డారు. శిక్షింపబడడం అంటే వారి జీవితాలు పాడైపోయినాయి. ముఖ్యంగా చిన్న ఉద్యోగస్తులు ఉన్నారు. సమితి టీచర్లు కూడా ఇందులో వచ్చారు. ఎవరైనా ఒక స్కూలు లేక స్కూల్సుకు సంబంధించిన కంటెన్‌జెన్సి విషయంలో ఆ హేడ్‌మాస్టరుతో కొంచెము తగాదాలు వచ్చి - ఆ ఎడ్యుకేషన్ ఇ.ఒ., లేక బి.డి.ఒ అడిగిన ప్రకారంగా వారు డబ్బు ముట్టచెప్పి రశీదులు మాత్రం ఇవ్వకుండా ఉన్నటువంటి టీచర్సును కూడా దీనిలోకి తీసుకొని వచ్చారు, ఆ టీచర్లు ఈ విషయంలో కుయ్యో ముయ్యోమని మొత్తుకున్నారు. డి.ఇ.ఓల దగ్గరకు, కలెక్టర్ల దగ్గరకు వెళ్ళారు. చివరకు పూర్తిగా పరిశీలించిన తరువాత, నిజానిజాలు తెలుసుకున్న తరువాత

ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తేబడ్డాయి. వారు వాటి విషయంలో పరిశీలించడానికి రెవ్యూ కమిటీకి పంపించారు. అవి అట్లాగే ఉన్నాయి కాని పరిష్కారం కాలేదు. అవినీతిపరులు, లంచగొండుల విషయంలో క్షమించమని, దయాదాక్షిణ్యాలు చూపించమని ఏ పరిస్థితులలో కూడా మేము కోరము. వారిమీద దయాదాక్షిణ్యాలు చూపించవలసిన అవసరం లేదు. ఇటువంటి సందర్భాలలో తీవ్రమైన చర్య తీసుకోవలసిందని మేము పదేపదే చెబుతున్నాము. మీరు తీసివేయబడిన అవినీతిపరుల విషయంలో వారిని మళ్ళీ తీసుకోవాలని మేము కోరము. 100 మంది అపరాధులు క్షమించబడినా కాని ఒక నిరపరాధి శిక్షింపబడడం తప్పు అన్నారు. ఈ విషయం మనకందరికి తెలుసు. ఈ పరిస్థితులలో క్రమం, అక్రమం చేసారు. ఎమర్జన్సీ తీసివేసారు, అన్నీ పోయాయి. కాబట్టి చిన్న ఉద్యోగస్థుల విషయంలో వారు పెట్టుకున్న మొరలను పరిశీలన చేయించి అక్రమంగా ఎవరిని అయితే తొలగించారో వారిని అయినా తీసుకోవాలని కోరుతున్నాను. మూకుమ్మడిగా అందరినీ తీసుకోమని చెప్పే వాళ్ళలో నేనుమాత్రం లేను. ప్రభుత్వం చేసిన ప్రతి చర్యను వ్యతిరేకించడం మా విధానం కాదు. మంచిపని చేసినప్పుడు తప్పకుండా సమర్థించవలసిందే. చెడ్డవాళ్ళ విషయంలో మీరు తీసుకున్న చర్యను సమర్థిస్తూ మంచివాళ్ళ విషయంలో అక్రమంగా తీసుకున్న చర్యను మేము ఆక్షేపిస్తున్నాము. వారు చాలా బీదవాళ్ళు, క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్. కానిస్టేబుల్సు టీచర్సు — ఇలాంటి వారందరూ దీనిలో వచ్చి నలిగిపోయారు. అటువంటివారి విషయంలో మీరు పరిశీలన చేయించి వారిని మళ్ళీ ఉద్యోగాలలోకి తీసుకునేటట్లు ప్రయత్నం చేస్తారని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ఇలాంటి ఉద్యోగస్థుల విషయంలో చాలా దయతలచిన విషయం మనకందరికి తెలుసు. వారు అడగకుండానే కోట్లానుకోట్ల రూపాయలు ఇంక్రిమెంట్సు క్రింద, టి. ఎ. ల క్రింద, డి. ఎ. ల క్రింద ఇస్తూనే వచ్చారు. ఈ రోజున ఆ తీసివేసిన చిన్న ఉద్యోగస్థులను క్షమించి పెట్టుకుంటే ప్రభుత్వానికి భారం అవుతుందని అనుకుంటే అది చాలా స్వల్పంగా ఉంటుంది. ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సు, కలెక్టర్సు, గెజిటెడ్ ఆఫీసర్సు—వీరందరూ ఈ వేళ ప్రభుత్వ ఉత్తర్వులను కూడా కేర్ చేయకుండా ఉండడం, వాటికి విలువ లేకుండా చేస్తూ ఉండడం నేరం కాదా? ప్రజలకు సంబంధించిన విషయాలలో ప్రజలకు అవసరమైనవి మీరు ఆర్డర్సు వేస్తే నెలల తరబడి ఇంప్లిమెంటు చేయకుండా ఉండడం చాలా నేరం కాదా? అది మన గౌరవానికి భంగం కాదా? ప్రభుత్వ గౌరవానికి భంగం కాదా? అటువంటి వారి విషయంలో ఏనాడు అయినా మీరు చర్యలు తీసుకున్నారా? అటువంటి వారి మీద చర్యలు తీసుకోకుండా నిరపరాధులైన చిన్న ఉద్యోగస్థుల విషయంలో డి. ఇ. ఒ. కూర్చొని ఏదో వ్రాసి పంపిస్తే దాని ప్రకారంగా వారి నోట్లో మట్టి కొట్టడం అన్యాయం. ఆ కేసులన్నీ పరిశీలన చేయించండి. వారి మొరలు వినండి. న్యాయంగా వారు చెప్పేది వినగలిగిన ఒక కమిటీని వేయండి. ఎవరైతే వీటన్నింటినీ నిర్ణయించి తీసి వేసిన వాటిలో సంతకాలు పెట్టారో వారినే మళ్ళీ

పరిశీలించమని అంటే వారి యాక్షనుకు వారు ఎప్పుడూ విరుద్ధంగా చేయరు. కాబట్టి కొత్తవారితో ఒక కమిటీని వేయండి. కొంచెము హృదయం ఉన్న అధికారులతో వేయండి. వారితో పరిశీలన చేయించిన తరువాత నిరపరాధులైన వారికైనా పునరావాసం కల్పించడానికి ప్రయత్నం చేయండి. అటువంటి హామీ ఇచ్చి ఎక్కడో మూరు మూల ఉన్న వారికి కాస్త ఆత్మ తృప్తి చేస్తారని విశ్వసిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. కాశయ్య :— అధ్యక్షా, ప్రిమెట్యూర్ రిటైర్‌మెంటు కోసం ఆనాడు ప్రభుత్వం అధికారులతో కమిటీలను వేసింది. ఈ విషయాలు అనధికారులకు కాని, మంత్రులకు కాని అప్పగించడం మంచిది కాదని, అధికారులకు అప్పగిస్తే న్యాయంగా చేస్తారని ఆశించడం జరిగింది. వారు పరిశీలన చేసిన తరువాత వారి నిర్ణయాల ప్రకారం కొన్ని వేలమంది ఉద్యోగాలు పోవడం జరిగింది. వీటిలో వాస్తవంగా తీసి వేయడానికి అర్హత ఉన్న వారు కొందరున్నారు. కొందరిని అనవసరంగా తీసివేసిన సందర్భాలు ఉన్నాయి. చాలా మంది దృష్టిలో బాగా కరప్టెడ్ ఇనెఫిషియంటు అని ఉన్న కొంతమందిని తీసి వేయకుండా కొంతమందిని తీసి వేయడం జరిగిందని కొన్ని సందర్భాలలో జరిగినటువంటి కేసులను బట్టి విమర్శ ఎక్కువగా ఉంది. ఎవరు కూర్చున్నా కొంత బద్ధ పెట్టుకొనడంవల్ల జరిగింది. అధికారులు కూడా మనుష్యులు కావడంవల్ల వారికి కూడా లైక్సు, డిస్ లైక్సు, విమ్సు అండ్ ఫాన్సీస్ ఉండడంవల్ల పొరపాట్లు జరిగాయి. కొన్ని సందర్భాలలో పెద్దగా పొరపాట్లు జరిగాయని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను. పోలీసు డిపార్టుమెంటులోను, రోడ్సు అండ్ బిల్డింగ్సు డిపార్టుమెంటులోను—ఇతర డిపార్టుమెంట్సులోను కొన్ని పొరపాట్లు జరిగాయి. కొన్ని వేల సంఖ్యలో కానిస్టేబుల్సు రిమూవ్ చేయబడ్డారు అన్ని సర్కిల్సులో కన్నా వరంగల్ డి. ఐ. జి. సర్కిలులో ఎక్కువ మంది తీసి వేయబడ్డారు. ఉన్నటువంటి పరిస్థితి మనకందరకూ తెలుసు. అట్లాగే ఫ్యాన్సు వ్యవహారంలో జరిగింది. వీటన్నింటినీ పునఃపరిశీలన చేయడానికి అవకాశం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఆనాడు అధికారులైతే నిష్పక్షపాతంగా చేస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే అనుకున్నదో అది మాత్రం సక్రమంగా జరుగలేదని నేను అభిప్రాయపడుతున్నాను. అధికారులు కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సు ఎట్లాగ వ్రాస్తారో ముఖ్యమంత్రిగారికి, మనకందరికీ తెలుసు. వీటన్నింటివల్ల కొన్ని పొరపాట్లు జరిగాయి. వీటిని సరిదిద్దుకోవలసిన అవసరం ఉంది. పునఃపరిశీలన చేయడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించినట్లు పత్రికలలో చూసాము. ఇదివరకు చేసిన అధికారులతో కాకుండా ఆ శాఖకు సంబంధించిన మంత్రిగారి అధ్యక్షతన ఈ నిర్ణయాలు తీసుకొని పునఃపరిశీలన జరిగి, తుది పరిశీలన ముఖ్యమంత్రిగారు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు కొంత టైము స్పేర్ చేసి దానిని పునఃపరిశీలన చేస్తే జరిగిటువంటి పొరపాట్లు సరిదిద్దడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అలాగ చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను అధ్యక్షా. ఆ విధంగా

చేసి న్యాయమైన కేసులలో తిరగి ఉద్యోగాలు ఇచ్చే అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. 25 సంవత్సరాలు కావాలనేటటు వంటి మాట, 50 సంవత్సరాలు ఏజి అనేటటువంటివి ఏవైతే ఉన్నాయో అవి కొన్ని సందర్భాలలో పూర్తి కాకుండానే జరిగాయి. వాటిని మన రాష్ట్ర ప్రభుత్వం వాటిని రీఇన్‌స్టేట్ చేసారు. ఇంకా కొన్ని ఉన్నాయని తెలుస్తున్నది. అందువల్ల ముఖ్యమంత్రి గారు కొంత టైము స్పేర్ చేసి తమ మంత్రివర్గ సహచరుల ద్వారా వారు స్వయంగా పరిశీలించడం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుంది అనేటటువంటి విశ్వాసం నాకు ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఈ ప్రిమెచ్యూరు రిటైర్‌మెంటు విషయంలో చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడారు. మాట్లాడిన వారిలో వన్ వే ట్రాఫిక్‌గా మాట్లాడినవారు ఎక్కువమంది ఉన్నారు. రంగదాసుగారు కాశయ్యగారు కొంత కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడారు. ఎమర్జన్సీకి దీనికి ఏమీ సంబంధం లేదు. రాజకీయాలకు, కులాలకు, మతాలకు వ్యక్తిగత రాగద్వేషాలకు సంబంధం లేదు. ప్యూర్లీ ఎడ్మినిస్ట్రేటివ్‌గా చేయడం జరిగింది. ఎమర్జన్సీలోనే కాదు ఇప్పుడు కూడ ప్రభుత్వానికి అధికారం ఉంది. రూల్సు ఎమెండుచేసిన తరవాత 50 ఏళ్ళ వయసు 25 ఏళ్ళ సర్వీసు అయినవారిని ప్రతి 6 నెలలకు ఒకసారి రెవ్యూ చేస్తున్నాము. ఇప్పుడు కూడా చేస్తున్నాము. దానిని ఆపలేదు. కాని మీరు చెప్పినట్లుగా 99 మందికి న్యాయం జరిగి ఒక్కరికి కూడా అన్యాయం జరగకూడదు. దానిని నేను అంగీకరిస్తున్నాను. ఈ ప్రిమెచ్యూర్ రిటైర్‌మెంటు మన ఒక్క రాష్ట్రంలో జరిగింది కాదు. కేంద్రప్రభుత్వము చేసింది. ఇతర రాష్ట్రాలలో కూడా జరిగింది. మీరు ఇక్కడ చైరులో ఉండగానే, అది ఇతర రాష్ట్రాలలో కూడా జరిగింది. ఇక్కడ చైర్‌లో ఉండగానే, అది ఇతర రాష్ట్రాలలో జరుగుతున్నప్పుడు గౌరవసభ్యులు కొంతమంది మన రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి నిద్రపోతున్నారు మన దగ్గర కూడా అలా ఏక్షన్ తీసుకోండి అని అడిగిన పెద్దమనుషులు ఉన్నారు చాలా మంది. ప్రభుత్వం ఆ నాడు చర్య తీసుకోలేదని ప్రభుత్వం మీద నేరం మోపారు. నేను ఆనాడే చెప్పాను. మీరు చేయమంటున్నారు కనుక చేస్తాను, మళ్లీ రికమెండేషన్సు తీసుకు రావద్దు, ప్రభుత్వాన్ని విమర్శించవద్దు అని ఆనాడే చెప్పాను. మీరు ఆ ప్రొసీడింగ్సు అన్నీ ఒకసారి తెప్పించి చూడండి. అవన్నీ అందులో ఉన్నాయి. చేసింది తప్పు అని కాదు. అవసరం కూడాను. కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వాలుగాని ప్రభుత్వంలో ఉన్న డెడ్‌వుడును కొంత తీసివేయాల్సిన అవసరం ఉంది. ఇందాక శ్రీరాములుగారు ఈ 55 సంవత్సరాల వయోపరిమితి ఏవో 3, 4 రాష్ట్రాలలోనే ఉంది, 58 సంవత్సరాలు పెట్టాలని కోరారు. కొంతమంది ఉద్యోగం చేసినా చేయకపోయినా, మొద్దులాగా పడి వున్నాసరే, ఈ మంత్రులు ఉంటే 5 సంవత్సరాలు ఉండిపోతారు కాని మనం 30 ఏళ్ళు ఉంటాము, మనల్ని ఎవరూ ఏమీ చేయలేరు, పనిచేసినా చేయకపోయినా 1-10 p. m.

పర్వాలేదు అనే భావం వాళ్ళలో ఉండకూడదనే ఈ రూల్సు ఎమెండు చేయడం జరిగింది. 50 సంవత్సరాల వయస్సు, 25 సంవత్సరాల సర్వీసుగాని వచ్చినవాళ్లు బాగా పనిచేస్తే ఇంకో మూడు సంవత్సరాలు ఎక్స్‌టెన్షన్ ఇవ్వవచ్చుగాని, వాళ్ళుపనికిరానివాళ్ళయితే,వాళ్ళను తీసేస్తేవాళ్ళకునష్టం కలుగుతుందంటే, కావాలంటే 25 సంవత్సరాల జీతం ఇచ్చి కూడా నమస్కారం పెట్టి పొమ్మంటే తప్పు లేదు. ప్రభుత్వం బాగుపడుతుంది. అట్లాంటివాళ్ళు ఉంటే దేశం, రాష్ట్రం నాశనం అయిపోతుంది. వాళ్ళను రెటైరు చేశాము తప్ప సస్పెండు చేయలేదు. డిస్మిస్ చేయలేదు. వాళ్ళకు పెన్షను ఇస్తున్నాము. నిజంగా అటువంటివాళ్ళకు మొత్తం జీతం ఇచ్చి ఇంటికి పొమ్మంటే మంచిది గానీ కొంతమంది కనుక అట్లాంటి వాళ్ళు ఉద్యోగంలో వుంటే రాష్ట్రం దేశం నాశనంఅయిపోయే పరిస్థితిలో ఉంది. అందువల్ల అట్లాంటి రిఫారం అవసరం అయింది. కాని దాంట్లో ఎవరికన్నా అన్యాయం జరిగితే నివారించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. అందువల్లనే రెవ్యూ కమిటీని వేశాము. ఎన్.జి.ఒక్స్. కేసులు కన్‌సర్న్డు మంత్రి ద్వారా వస్తుంది. గెజిటెడ్ ఆఫీసర్ల కేసులు అయితే డైరెక్టుగా నా దగ్గరకు వస్తాయి. నేను కేర్‌ఫుల్‌గా చూస్తున్నాను. ఎక్కడెక్కడ అన్యాయం జరిగింది, ఫ్లిమ్సీ గ్రవుండ్సు మీద ఎక్కడ రిటైర్ చేశారు అనేది నేను స్వయంగా చూస్తున్నాను. ఎందుకంటే ఇప్పుడు అటువంటి పరిస్థితి వచ్చింది కనుక. ఎమర్జన్సీ పోయింది కనుక ఇప్పుడు ఇదీ పోయింది అనుకోకూడదు. ఎమర్జన్సీ ఉన్నా లేకపోయినా ప్రభుత్వానికి ఎప్పుడూ అధికారం వుంది. ప్రభుత్వ స్టాండింగు ఆర్డర్సు వున్నాయి. ప్రతి 6 నెలలకు, ప్రతి డిపార్టుమెంటులోనూ రెవ్యూ చేయాలని ఇప్పటికి వుంది. తీసేయలేదు. దానివల్ల ఎక్కడయినా నిజంగా కొంతమంది అమాయకులకు అన్యాయం జరిగివుంటే సవరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ప్రభుత్వోద్యోగులపట్ల నాకు ఉన్నంత సానుభూతి మరెవరికి లేదని నేను ధైర్యంగా చెప్పగలను. ఈనాడు రాష్ట్రంలో వున్న తెలంగాణా ఎన్.జి.ఓస్. గాని ఆంధ్ర ఎన్.జి.ఓక్స్. గాని ఎప్పుడూ లేనంత సహకారం. అభిమానం ఈనాడు ప్రభుత్వంలో ఉన్నదని ధైర్యంగా చెప్పగలను. ఉద్యోగుల సంఘాల వారిని కూడా అడిగితే చెబుతారు. ఎవరి కాలంలో వారికి ఏమి లాభం జరిగింది. ఎవరి టైములో వాళ్ళ సమస్యలు పరిష్కారం అయ్యాయి, వాళ్ళు చెపుతారు. నేను వేరే చెప్పవక్కరలేదు. ఈనాడు ప్రభుత్వోద్యోగుల అండ, అభిమానం మా ప్రభుత్వానికి పూర్తిగా ఉందని నేను ధైర్యంగా చెబుతున్నాను నిజంగా ఎక్కడన్నా అన్యాయం జరిగితే తప్పకుండా రెవ్యూ చేస్తాము. నా దగ్గరకు నిరాహారదీక్ష పూనిన ఉద్యోగులు కూడా వచ్చారు. శ్రీరాములుగారు కూడా వచ్చారు. ఎసోసియేషన్సు వాళ్ళుకూడా వచ్చారు. నా మాట మీద విశ్వాసం ఉంటే నిరాహారదీక్ష వదలిపెట్టండి, అన్యాయం జరిగితే నేను న్యాయంగా చూస్తాను అని అంటే వాళ్లు నామాటమీద విశ్వాసం వుంచి నిరాహార దీక్ష విరమించారు. ఇవాళ పత్రికలలో ప్రకటన చూశారు. మళ్లీ ఆగస్టు 31 వ తేదీ వరకు టైము యిచ్చి అపీల్సు పెట్టుకోండి ఎక్కడన్నా అన్యాయం జరిగితే తప్పకుండా రెవ్యూ చేయబడుతుందని చెప్పాను. వాళ్ళకు

ఎక్కడనా్నా అన్యాయం జరిగివుంటే సాధ్యమైనంతవరకు న్యాయం చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. దీనికి ఎమర్జన్సీతో గాని, ఎవరో చెబితే చేసింది గాని కాదు. నేను ఒకటే మాట చెబుతున్నాను. జనతాపార్టీ వారు గాని, ఇతర పార్టీలవాళ్ళుగాని ఎంతో గంభీరంగా ఉపన్యాసాలు ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందని నేను అడుగుతున్నాను. ఈ ప్రిమెచ్యూర్ రిటైర్డు ఉద్యోగుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఏమి చర్య తీసుకుంది? మీరు అక్కడ అడగలేక ఎందుకు మా ప్రభుత్వాన్నే అడగవలసివచ్చింది అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—రైల్వే మంత్రిత్వ శాఖలో వున్నవాళ్ళను . .

శ్రీ జె. వెంగళరావు :—రైల్వే మంత్రిత్వ శాఖ విషయం వేరు. అనేక డిపార్టుమెంట్సులో కొన్ని వేలమందిని ప్రిమెచ్యూర్‌గా, రిటైరు చేసింది కేంద్రప్రభుత్వం. వాళ్ళ విషయములో కేంద్రములో వున్న జనతాపార్టీ ప్రభుత్వం ఏమి చేసింది? ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేసాయి? వాళ్ళ అందరికన్నా ముందుగా నేను యిక్కడ న్యాయంచేసి చూపిస్తాను. మా ప్రభుత్వం మీద నిందవేసే హక్కు నైతికంగా మీకు తక్కువ వుంది. ఎందుకంటే మీ సెంట్రల్ గవర్నమెంటు దీనికి మార్గదర్శకంగా వుండాలి. ప్రతి డిపార్టుమెంటులో కొన్ని వేల మంది ప్రిమెచ్యూర్‌గా రిటైర్‌చేసిన వాళ్ళ గురించి వరకూ ఇంత ఏమి చర్య తీసుకోలేదు. వాళ్లు ఆర్టికల్ 311 క్రింద డిస్మిస్ అయినవాళ్ళ విషయంలోనే ఏక్షన్ తీసుకున్నారు. వాళ్ళకన్నా ముందే మా ప్రభుత్వం ఏక్షన్ తీసుకుంది. రిఇన్‌స్టేటు చేశాము అందరూ ఆఫీసులకు వెళుతున్నారు. ఎట్టి ఆటంకం లేదు. హాసన్‌గారు ఉస్మానియా యూనివర్సిటీవిషయం చెప్పారు. ఏక్టింగు వైస్ ఛాన్సిలర్‌గా శ్రీ బి.పి ఆర్. విఠల్ వచ్చినతరవాత అవసరమైతే తిరిగి రెవ్యూ కమిటీవేసి అక్కడ లెక్చరర్సు విషయంలో, రీడర్సు విషయంలో, ప్రొఫెసర్సు విషయంలో రెవ్యూ చేయమని వ్రాయడం జరిగింది. రెవ్యూ కమిటీ వేస్తారు. అందుకని ప్రిస్టేజి క్వశ్చన్‌గా తీసుకొని, ఎవరిమీద కక్ష సాధించాలనే ఉద్దేశ్యం నాకు ఉందని ఎవరూ అనుకోవద్దు. నేను సాధ్యమైనంత వరకు ఎప్పుడైనా ఉపకారం చేయడానికే ప్రయత్నిస్తాను. మరీ పనికిరాని చెత్తను పెట్టుకొని, దయా దాక్షిణ్యాలు చూపవద్దు అనే మాట నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వంలో నా జీతం నాకు వస్తుంది. ప్రజలు పాడైపోయినా పర్వాలేదు అనుకునే వాళ్ళను యింకో 5 ఏళ్లు తగ్గించి అయినా, మొత్తం వాళ్ళ జీతం యిచ్చి అయినా ఇంటికి పంపించడానికి అయినా మనం వెనుకాడకూడదని మనవిచేస్తున్నాను. అన్యాయం జరిగిన వాళ్ళ విషయంలో ప్రభుత్వం తప్పకుండా సానుభూతితో వ్యవహరిస్తుంది. ప్రతిపక్ష పక్షాల మాట మీద కన్నా నా మాట మీదనే వాళ్ళకు ఎక్కువ విశ్వాసం వుంది. వాళ్ళకు న్యాయం చేస్తాననే విశ్వాసం వారికివుంది. సర్వీసు ఎసోసియేషన్సు ఈ వాడు మా ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసం, అభిమానం ఇంతకు ముందులేదు. వారికి న్యాయం చేస్తానని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ముఖ్యమంత్రిగారు అంతా సమంజసంగా చేస్తానని చెప్పారు... ...

శ్రీ జె. వెంగళరావు :— అంతా సవ్యంగా చేశానని చెప్పానా? ఎక్కడన్నా లోట్లు ఉంటే సరిచేస్తానని చెప్పాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—ఓత్ మోటివ్ చేయకపోతే సరిపోతది. పార్లమెంటు ఎలక్షన్సుకన్నా పూర్వం వరంగలు మునిసిపల్ కమీషనరును కంపల్సరీగా రిటైర్ చేసి, ఎలక్షన్సు అయినతరువాత మళ్ళీ రిఇన్‌స్టేటు చేయడం అంటే ఎవరుగాని ఏమి భావిస్తారు?

శ్రీ జె. వెంగళరావు :— ఇండివిడ్యువల్ కేసెస్ నేను చెప్పలేను. ఇండివిడ్యువల్ కేసెస్ ఎలా తెలుస్తుంది? అటువంటి కేసెస్ ఉంటే మీరు నాకు వ్రాసి యిస్తే నేను యాక్షన్ తీసుకుంటాను

శ్రీ ఎస్. వెంకటరత్నం :—నేను స్పెసిఫిక్ కేసు వ్రాసాను.

శ్రీ జె. వెంగళరావు :—మీకు ప్రత్యేకంగా నారయ్యగారి మీద కోపము. ఆయన కేసు నేను చూస్తాను.

Mr. Speaker:—The question is :

"That this House recommends to the Government to reinstate all the prematurely retired empyoyees of our State and if necessary take action as per existing service rules, against such employees with specific charges, giving them equal opportunity to defend."

The Motion was negatived.

1-20 p. m. re: RELEASE ALL POLITICAL PRISONERS INCLUDING OF NAXALITES.

Sri Vanka Satyanarayana:—Sir, I beg to move:

"That this House recommends to the State Government to release all the Political prisoners including Naxalites immediately and witadraw all the pending cases against the political prisoners including Naxalites pending before courts in the State."

Mr. Speaker:— Resolution moved.

శ్రీ జె. వెంగళరావు :—ఇదివరకు 329 క్రింద ఇచ్చారు. దానికి నేను జవాబు చెప్పేశాను, మళ్ళీ ఎందుకు డిస్కషన్?

శ్రీ వంకా సత్యనారాయణ :—ఈలోగా పరిస్థితిలో మార్పు వచ్చింది కదా.

శ్రీ జె. వెంగళరావు :—మీలో మీరే పోటీ పడుతున్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :— పోటీ పడినా మంచికే పోటీ పడుతున్నాము కాని చెడ్డకు కాదు. దీని విషయంలో కొంత పేషెంటుగా ఈ ఇస్యూ యొక్క డెప్తు అర్థము చేసుకొని ముఖ్యంగా ప్రభుత్వము వారు ఈ కేసులను పరిశీలన చేయాలని కోరుతున్నాను. ఎందుచేతనంటే ఈ సమస్య మొన్న ముఖ్యమంత్రిగారు అన్నట్లుగా 329 సందర్భంలో వచ్చింది. కొంత రిలింకింగు చేసేటటువంటి స్టేటుమెంటు ముఖ్యమంత్రిగారే చేశారు. ఇంకా కాస్త రిలింకు చేస్తే ఈ ఇస్యూ సాల్వు అయిపోతుంది. అందుకోసమే ఈ రిజల్యూషను మూవ్ చేశాము. అంతే కాని ఏదో పేపర్లో వేయించుకోవడం కోసమో, పోటీ పడడం కోసమో కాదు. మీరు అంతా రెడీ అంటారని మేము ఏర్పాట్లు చేస్తున్నాము. అన్ని ఎక్స్‌ప్లెయిన్ చేస్తున్నాము. నెమ్మది నెమ్మదిగా మీరు కన్‌విన్సు అవుతున్నట్లు కనపడుతున్నారు. అందుకోసమే ఈ సమస్య పదే పదే తీసుకొస్తున్నాము అంటే దీనికి పొలిటికల్ ఇంపార్టెన్సు ఉంది. ఆ పాయింటుకి ముఖ్యంగా ఇందులో రెండు డివిజనులు ఉన్న మాట అందరికీ తెలుసు.

శ్రీ జె. వెంగళరావు :—ఇందులో అంటే దేంట్లో.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఇందులో అంటే నక్సలైట్ల మూవ్‌మెంటులో. డిఫరెన్సు ఉన్న మాట వాస్తవమే. కొల్హాపూరు దగ్గర మీట్ అయి ఒక ప్రకటన చేశారు. అది చూశాక ఈ రిజల్యూషను చాలా అవసరమని పెట్టడం జరిగింది. అది కేచ్ చేయవలసిన పాయింటు. పొలిటికల్ అయిడియాలజిష్టులను లేక మన ఒపీనియనుకు భిన్నము అయినంత మాత్రము చేత అందరూ కూడా హింసావాదులని నెట్టివేయడం న్యాయము కాదు. మహాత్మాగాంధీగారు చెప్పారు. నేషనల్ మూవ్‌మెంట్సులో కూడా అన్ని ఫోర్సు మనము ఆమోదించాము. ప్రపంచము అంతా కూడా ఆమోదించింది. ప్రజలందరికి ఇబ్బందికరంగా ఉన్న ప్రభుత్వము ఉన్నప్పుడు ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా విననప్పుడు బాలెట్ పేపర్ మెజారిటీకి కూడా లొంగనప్పుడు ఆ ప్రభుత్వాలను హింసాయుతంగా కూలదోసే అధికారం ప్రజలకు ఉందని మహాత్మాగాంధీగారు చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు :—గాంధీగారి మాటలను చెప్పే అధికారం మీకు లేదు. ఆయనను ఎందుకు అపవిత్రము చేస్తారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—చెప్పే అర్హత మాకు ఉంది. ఎందు చేతనంటే మేము జాతీయోద్యమములో పాల్గొన్నాము. ఆయన గురించి చదివిన వారము. మననము చేసుకొన్న వారము. నాన్‌వయిలెన్సు మూవ్‌మెంటులో జైలుకు వెళ్ళి శిక్షను అనుభవించినవారము. కాబట్టి ఆ కొటేషన్స్ చెప్పడానికి మాకు అర్హత ఉంది. ఇక్కడ పాయింటు ఏమిటంటే నక్సలైటు లందరినీ కూడా రిలీజు చేయండి. లేకపోతే ఆమ్నెస్టీ ప్రకటించండి అంటే

నక్సలైట్లు చేసిన చర్యలను కౌంటర్ పోజ్ చేస్తున్నారు. ఫలానా వారిని చంపారు, ఫలానా కుటుంబము మీద దాడి చేశారు అంటున్నారు. నక్సలైట్లను పట్టుకొనడం కోసము శ్రీకాకుళము జిల్లాలో స్పెషల్ ఆరమ్డ్ పోలీసును పెడితే వారు ఎన్ని ఘాతుకాలు చేశారో అన్నది శ్రీకాకుళం జిల్లా యమ్.ఎల్.ఏ. లను కాని మంత్రులను కాని అడగండి. లక్షణదాసుగారు చెయ్యూపుతున్నారు. ఇక్కడ కాదు. బైటకు వచ్చి చెప్పాలి. ఈ రకంగా దౌర్జన్యము చేయడం అనేటువంటిది వన్ వే ట్రాఫిక్ కాదు. రెండు సైడులలోనూ జరిగింది.

శ్రీ జె. వెంగళరావు :—శ్రీకాకుళం జిల్లాలో ఏమి ఘాతుకాలు జరిగాయో మీరెప్పుడేనా వెళ్ళి చూశారా ?

శ్రీ వంకా సత్యనారాయణ :—మీకు, సెంట్రల్ గవర్నమెంటుకు రాజేశ్వరరావుగారు ఎప్పుడు ఎక్కడ ఏ గ్రామంలో ఏ ఇన్సిడెంటు జరిగిందో, ఆయన స్వయంగా గ్రామాలు తిరిగి 16 పేజీల డీటైల్సు ఇచ్చారు.

శ్రీ జె. వెంగళరావు :— మీరు వెళ్లారా అంటే రాజేశ్వరరావుగారి సంగతి చెబుతారేమిటి ?

శ్రీ వంకా సత్యనారాయణ :— నేనూ చాలా సార్లు వెళ్లాను. అనేక కమిటీలలో పంపించారు కదా మీరు, ఎస్టిమేట్సు కమిటీలో వెళ్లాము. శ్రీరాములు గారు కూడా మెంబరు, కాంగ్రెసు సభ్యులు చాలామంది మెంబర్సు. అనసూయ దేవిగారు కూడా వచ్చారు. ఆవిడ కూడా న్యాయం చెప్పాలి. ప్రజలంతా అక్కడికి వచ్చారు. అక్కడి ప్రజలు పోలీసులు చేసిన కిరాతకాలు స్వయంగా వచ్చి చెప్పారు. అందుకోసం ఏమిటంటే ఈ పాయింటు వచ్చినప్పుడు పరపక్షము, స్వపక్షము అనే విభేదము లేకుండా వాస్తవాన్ని వాస్తవంగా చెప్పడం ద్వారా కూడా వాస్తవమైన ఒపీనియన్‌కు రావడానికి వీలుపడుతుందని మాత్రమే మనవిచేస్తున్నాను. అందుకోసం ఇప్పుడు అటువంటి స్టోరీస్‌లోకి వెళ్లడం సంభవించినప్పుడు ఒక నక్సలైటును పట్టుకోడానికి ఎన్ని గ్రామాలు ఖాళీ చేయించారు. ఎంతమందిని జైళ్ళలో పెట్టారు, ఎంతమంది అమాయకులను చావతన్నడం జరిగింది అనే లెక్కలలోకి వెడితే అటూ ఇటూ ఎకౌంట్సు చూస్తే ఈ సమస్య సాల్వు కాదు. ఒక పొలిటికల్ సిట్యుయేషను మారిన సందర్భంలో ఈ వ్యక్తిగత హింసను బలపరిచే సమస్యే లేదు. వక్తులను చంపడం ద్వారా సోషలిజము వస్తుందని ప్రచారం చేయడం మా ఉద్దేశం కాదు. ఈ అప్రోచ్ విధానం పద్ధతిలో లేకపోతే ఈ సమాజం మారిన పరిస్థితులలో ముందు చైతన్యము రావాలి అంటే మెజారిటీ ప్రజానీకం ముందుకు రావాలి. అప్పుడు ప్రజలు ఏ ఫారము తీసుకుంటారో ఆ ఫారమ్‌లోనే రాజకీయపక్షాలు కూడా పోవాలి. అందుకని నక్సలైట్లనందరినీ విడుదల చేయమంటే మీరు వారు చేసిన ఘాతుకాలు చెపుతూంటే, అని వారు చేసిన ఘాతుకాలు అవునో కాదో తెలియదు. అవి అన్నీ కూడా మేము బలపరచడం లేదు. నేను మనవిచేసేదేమంటే పొలిటికల్ సిట్యుయేషన్ మారింది

కాబట్టి గవర్నమెంటు దీర్ఘంగా ఆలోచించి వీరందరికీ కూడా ఆమ్నెస్టీ ప్రకటిస్తున్నాము అంటే జైళ్లలో ఉన్న వారు బయటకు రావడానికి సాధ్యం. అనేక వేల మంది కేసులలో ఉన్నారు. కొంతమంది అమాయకులు కూడా ఉన్నారు. కోయలు మీకందరికి ఉత్తరాలు వ్రాశారు. తామంతా డెమాక్రటిక్ పద్ధతులలో పోట్లాంటామని వ్రాశారు. నాలుగు సంవత్సరములు శిక్ష అనుభవించిన వారు ఉన్నారు. నాలుగు సంవత్సరములు శిక్ష అనుభవించిన వారిని విడుదల చేయవచ్చు. అటువంటప్పుడు ఇప్పుడు ఉన్న పొలిటికల్ సిట్యుయేషను దృష్ట్యా ఉన్న కేసులు ఎత్తి వేయడం, అలాగే శిక్ష అనుభవిస్తున్నవారిని విడుదల చేయడం, అండర్ గ్రౌండ్‌లోని వారంతా బయటికి వచ్చేస్తే వారి మీద కేసులు పెట్టమని ప్రభుత్వమూ ప్రకటన చేస్తే ఖాయంగా మార్పువస్తుందని నేను విన్నవిస్తున్నాను. ఇది చాలా బోల్డ్ స్టెప్. ఈ స్టెప్‌ని తీసుకోవాలి. ఈ స్టెప్‌ని తీసుకుంటే రాష్ట్రములో మంచి పొలిటికల్ వాతావరణము వస్తుందని వారు కూడా రాజకీయ జీవితములో కలుగచేసుకొని ప్రజల హక్కుల కోసం సాగే కార్యక్రమాలలో కలిసి రావడం కోసం వారికి ఆ అవకాశం ఇవ్వాలని, అటువంటి అవకాశం ఇవ్వడం ద్వారా మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Mr. Speaker:–I have directed that there should be no question hour to-morrow. The House meets at 9–00 a. m. to-morrow and stands adjourned to-day.

(The House then adjourned till nine of the clock on Saturday, the 16th July 1977).